నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 12, జూన్ 2024 | 16 పేజీలు



# బోర్డులకే పరిమితం ...




16లో...

- నిరూపయోగంగా క్రీడాప్రాంగణాలు
- పట్టించుకోని అధికారులు
- మౌళిక వసతులు కల్పించని వైనం
- ఆటలకు దూరమవుతున్న క్రీడాకారులు
- నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం



# ఆటలకు బై... ఇక పాఠాలకు సై


- పాఠ్యపుస్తకాలు, యూనిఫాం పంపిణీకి సిద్ధం
- కొనసాగుతున్న బడిబాట
- చురుగ్గా మన ఊరు మన బడి పనులు
- తెరుచుకోనున్న మూసిన పాఠశాలలు
- నేడు పాఠశాలలు పునఃప్రారంభం

**ప్రభాతవార్త, సూర్యాపేట :** వేసవి సెలవులు ముగిసాయి. 50 రోజుల పాటు విద్యార్థులు ఆట, పాటల్లో నిమగ్నమయ్యారు. 10 నెలల పాటు విద్యాసంస్థల్లో చదువుకే పరిమితమైన విద్యార్థులు 50 రోజులు వేసవి సెలవుల్లో ఎంజాయి చేశారు. ఇక ఆటపాటలకు స్వస్తి పలికి బడిబాట పట్టనున్నారు. వేసవి సెలవులు అనంతరం నేడు పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు విద్యార్థులు పాఠశాలలకు సై అంటున్నారు. ఆటలకు బై చెప్పి బడిబాట పట్టనున్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా బడిబాట కొనసాగుతుంది ఈ నెల 6న ప్రారంభించిన కార్యక్రమం 19న ముగియనుంది. నేడు పాఠశాలలు పున ప్రారంభం కానున్న నేపథ్యంలో బడిబాటలో భాగంగా పాఠశాలల ద్వారాలకు తోరణాలను కట్టి పండుగ వాతావరణంలో పాఠశాలలను ప్రారంభించేందుకు అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చర్యలు తీసుకుంటున్నారు. పాఠ్యపుస్తకాలు మండల రిసోర్స్ కేంద్రాలకు చేరాయి.

వివరాలు 2వ పేజీలో...

# అనధికారిక వెంచర్లలో చిత్రాలు .. విచిత్రాలే..

**గుండాల, ప్రభాతవార్త :** అనధికారిక వెంచర్ల పేరుతో ప్లాట్‌లను నిర్వహిస్తున్న రియలేస్టేట్ వ్యవహారంపై తవ్విన కొద్ది ఆసక్తి కరమైన వివరాలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. ఉద్యానవనం పేరుతో రియాల్టర్‌లు ప్రచారం చేసుకుంటూ ఫాం ల్యాండ్ వ్యవహారాలతో అనధికారిక వెంచర్లను నిర్వహిస్తూ ప్రభుత్వానికి ఒకవైపు ఆదాయానికి గండి కొట్టడంతో పాటు అమాయక ప్రజలకు గజాల రూపకంగా ప్లాట్‌లను అంటకడుతూ కుచ్చుటోపి పెడుతున్నారు. ఇటీవల ప్రభాతవార్త ఫాంల్యాండ్ ముసుగులో అనధికారిక వెంచర్లను నిర్వహిస్తూ అనేక అవకతవకలకు పాల్పడుతున్న వ్యవహారాలపై కూపీ లాగడంతో రిజిస్ట్రేషన్ చేయడానికి తహాసిల్దార్‌లు నిరాకరిస్తున్నారు. యాదాద్రిభువనగిరి జిల్లాలో ప్రధానంగా ఆత్మకూరు(ఎం), మోత్కూరు, మోటకొండూర్, గుండాల, ఆలేరు, యాదగిరిగుట్ట, తదితర ప్రాంతాలలో రియలేస్టేట్‌లలో రియలేస్టేట్ వ్యాపారులు చట్టంలో ఉన్న లొసుగులను ఆసరాగా చేసుకుంటూ ఒక అనధికారిక వెంచర్లను దర్జాగా నిర్వహిస్తున్నారు.



- తవ్విన కొద్దిగా వెలుగులోకి వస్తున్న అక్రమాలు
- వెంచర్లకు రైతుబంధు నిధులు జమ
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

2 లో..



- ఇష్టానుసారంగా తవ్వకాలు
- గుంతలు పూడ్చకుండా రోడ్డు మరమ్మతులు
- వాటర్ చల్లకుండా చేస్తున్న రోడ్డు పనులు
- దుమ్ములేస్తుండడంతో వాహనచోదకుల అవస్థలు
- టెలిఫోన్ లైన్లు కోసం అదనంగా గుంతలు

# అస్తవ్యస్త పనులతో పొంచి ఉన్న ప్రమాదాలు

**తిరుమలగిరి ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నేషనల్ హైవే రోడ్డు విస్తరణ పనుల్లో నాసిరకంగా పనులు చేస్తున్నారు. అంతే కాకుండా కొన్ని చోట్ల రేగడి బురద ఉన్నా రేగడి బురద తీయకుండా దానిపైనే మొరంపోస్తూ రోడ్డు వేస్తున్నారు. వీటిని పరిరక్షించడానికి అక్కడ అధికారులు లేకపోవడంతో కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా రోడ్లు పోస్తున్నారని ఇక్కడి గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అదేకాకుండా రోడ్డుకు ఇరువైపులా మోరీలు చేపడుతుండడంతో నాసిరకం సిమెంట్‌తో నాణ్యత లేకుండా మోరీలు ఏర్పాటు చేస్తున్నారు. కొన్ని చోట్ల కేబుల్ వైర్ల కొరకు ఇష్టానుసారంగా రోడ్లపై గుంతలు పెడుతూ సమయానిక గుంతలు పూడ్చకపోవడంతో యాక్సిడెంట్లు అయిన సందర్భాలు చాలా ఉన్నాయి.

2వ పేజీలో...

# ఆటలకు బై ... ఇక పాఠాలకు సై

మొదటి పేజీ తరువాయి

అక్కడి నుంచి ప్రధానోపాధ్యాయులు పాఠ్యపుస్తకాలను తమ తమ పాఠశాలకు తీసుకెళుతున్నారు. నేడు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయనున్నారు. అదేవిధంగా యూనిఫాం కూడా కుట్టి సిద్ధంగా ఉంచారు. ఒక్కొక్క విద్యార్థికి రెండు జతలు యూనిఫాం అందజేయనున్నారు. ఏకరూప దుస్తులు ఆయా మండలాల్లో మహిళా సంఘాలకు వస్త్రాలను ఇచ్చి కుట్టించారు. ఈ నెల ఐదు నాటికి యూనిఫామ్స్ కుట్టి అందజేశారు. ఆయా పాఠశాలకు యూనిఫాం చేరేలా ఎంఈవోలు బాధ్యతలు తీసుకున్నారు. నల్గొండ జిల్లాలో 87,015 విద్యార్థులకు 1,91,529 మీటర్ల వస్త్రం, సూర్యాపేట జిల్లాలో 53,298 మందికి 1,16,000 మీటర్ల వస్త్రం, యాదాద్రి భువనగిరి జిల్లాలో 47,132 మంది విద్యార్థులకు 1,06,296 మీటర్ల వస్త్రాన్ని ఏపీఎంల ద్వారా మహిళా సంఘాలకు అప్పగించారు. ఆయా జిల్లా కలెక్టర్‌లు, విద్యాశాఖ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నిర్ణయించిన గడువులోపు యూనిఫాం కుట్టేల చర్యలు తీసుకున్నారు. ఇదిలా ఉండగా ఉండగా నల్గొండ జిల్లాలో 1126 ప్రాథమిక, 128 ప్రాథమికోన్నత, 229 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 700 ప్రాథమిక, 81 ప్రాథమికోన్నత, 217 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 488 ప్రాథమిక, 70 ప్రాథమికోన్నత, 171 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 3,210 పాఠశాల ఉండగా 2,11,009 మంది విద్యార్థులు చదువుతున్నారు. విద్యార్థులందరికి పాఠశాలల ప్రారంభం నాటికి యూనిఫాం, పాఠ్యపుస్తకాలు అందజేయనున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఆరు నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను కూడా అందించేందుకు అధికారులు ఏర్పాటు చేశారు. నేడు నోటు పుస్తకాలు అందజేయనున్నారు. కాగా ఈ సంవత్సరం మూతబడిన పాఠశాలలను కూడా తెరిపించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. విద్యార్థులు లేక పలు పాఠశాలలు మూతపడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ప్రభుత్వం 2024 -2025 విద్యా సంవత్సరంలో మూతపడిన పాఠశాలలను తెరిపించనున్నారు. నల్గొండ జిల్లాలో 274 పాఠశాలలో గత సంవత్సరం పిల్లలు లేక మూతపడ్డాయి. సూర్యాపేట జిల్లాలో 80 పాఠశాలలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 11 పాఠశాలలు మూతపడ్డాయి. వీటన్నింటిని గుర్తించి ఈ విద్యా సంవత్సరం ప్రారంభించేలా చర్యలు చేపట్టారు. అదేవిధంగా ఏకోపాధ్యాయు పాఠశాలను కూడా నడిపించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. విద్యా మిషన్‌లను కూడా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. అదేవిధంగా అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులు వేగవంతం చేస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల కింద 1992 బడులను ఎంపిక చేశారు. పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించేందుకు ఈ పథకం కింద నిధులు మంజూరు చేశారు. కొన్ని పాఠశాలల్లో ఇంకా పనులు కొనసాగుతున్నాయి. నల్గొండ 937, సూర్యాపేట జిల్లాలో 536, భువనగిరి జిల్లాలో 519 పాఠశాలలు అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం కింద ఎంపిక చేసి పనులు కొనసాగిస్తున్నారు. సాధ్యమైనంత తొందరలో పనులు పూర్తిగా మించే విధంగా చర్యలు చేపట్టారు. దీంతో విద్యార్థులకు పూర్తిస్థాయి సౌకర్యాలు కలగనున్నాయి. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఈ పథకం కింద ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తుంది. అదేవిధంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో మన ఊరు మన బడి పథకం కింద 1097 పాఠశాలలను ఎంపిక చేశారు. కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసింది. పనులు ఆయా పాఠశాలల్లో ఇంకా కొనసాగుతున్నాయి. మన ఊరు మన బడి పథకం కింద సూర్యాపేట జిల్లాలో 329, నల్గొండ జిల్లాలో 517, యాదాద్రి భువనగిరి జిల్లాలో 251 పాఠశాలలను ఎంపిక చేశారు. ఇంకా పనులు కొనసాగుతూనే ఉన్నాయి. బిల్లులు సక్రమంగా రాక కాంట్రాక్టర్ మధ్యలోనే పనులు వదిలేసి వెళ్ళడంతో నిలిచిపోయాయి. ప్రస్తుతం ఎన్నికల కోడ్ ముగిసిందున బిల్లులు మంజూరు అవుతే పనులు మరింత వేగవంతం కానున్నాయి. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఏది ఏమైనాప్పటికి ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది. ప్రస్తుతం అమలు చేస్తున్న పథఖాలను సమర్థవంతంగా నిర్వహిస్తే ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ కలిగి ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా తయారవుతాయి. విద్యార్థుల సంఖ్య కూడా పెరుగుతుంది. వేసవి సెలవులు అనంతరం నేడు పాఠశాలలు పునఃప్రారంభం చేసేందుకు పండుగ వాతావరణాన్ని కల్పించేందుకు అధికారులు, ఉపాధ్యాయులు చర్యలు తీసుకుంటున్నారు.

# అనధికారిక వెంచర్లలో చిత్రాలు .. విచిత్రాలే..







మొదటి పేజీ తరువాయి

ఇదిలా ఉండగా ఫాంల్యాండ్ వ్యవహారంలో నిర్వహిస్తున్న వెంచర్లలో చివరకు మూడు గజాల భూమిని సైతం తహసిల్దార్ కార్యాలయంలో దర్జాగా పట్టాల మార్పిడి చేసిన సంఘటనలు గుండాల మండలంలో ఉన్నాయి. పేరుకేమో ఫాంల్యాండ్స్ అని ముసుగు వేసుకుంటూ అనధికారిక వెంచర్లను నిర్వహిస్తున్న భూముల్లో యద్ధేశ్చగా రోడ్లు, లైటింగ్, విద్యుత్ స్థంబాలను ఏర్పాటు చేయడంతో పాటు సదరు భూముల చుట్టూ ప్రహరీగోడ లోపలికి వెళ్ళే ప్రధాన ద్వారంల వద్ద ఆర్జీలు, తోరణాలతో నిర్మాణాలు చేసిన సంఘటనలు ఉన్నాయి. ప్రభుత్వం ధరణి పోర్టల్‌లో కుంటాలుగా భూములను విభజించి పట్టాలు చేయవద్దంటూ స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికి గుండాల మండలం మరిపడగ, వెల్మజాల, అనంతారం గ్రామాలతో పాటు ఆత్మకూరు(ఎం), మోత్కూరు, మోటకొండూర్, తదితర మండలాల్లో రియలేస్టేట్ వ్యాపారులు రెవెన్యూ అధికారులను మచ్చిక చేసుకుని దర్జాగా రిజిస్ట్రేషన్‌ల పర్వం కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు లేకపోలేదు. ఇదిలా ఉండగా ... ఫాం ల్యాండ్ వ్యవహారంలో ప్లాట్‌ల విక్రయాలను చేపట్టిన రియలేస్టేట్ వ్యాపారులు తహసిల్దార్ కార్యాలయాల్లో కుంట చొప్పున వ్యవసాయ భూములుగానే పట్టాల మార్పిడి చేస్తుండడంతో సదరు భూములకు సైతం దర్జాగా రైతు బంధు నిధులు సైతం జమ అవుతున్నట్లు సమాచారం. అనధికాలంలోనే సదరు కుంట వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూములుగా మార్చుకుని అదే ఫాం ల్యాండ్ వెంచర్లు గల భూమిని గజాలుగా సబ్ రిజిష్టర్ కార్యాలయాలలో యద్ధేశ్చగా పట్టాల మార్పిడి సాగుతూనే ఉంది. దీనికంతటికి ప్రధాన కారణం రియలేస్టేట్ వ్యాపారులు అధికారిక వెంచర్లుగా కొనసాగించాలంటే ప్రభుత్వం నుంచి అనేక అనుమతులు పొందడంతో పాటు గ్రామపంచాయతీలకు వెంచర్ నిర్వహించే భూముల్లో 1/10వ వంతు భూములను గ్రామపంచాయతీలకు అప్పగించాల్సి ఉంది. వీటన్నింటిని దక్కించుకోవడానికి రియలేస్టేట్ వ్యాపారులు తొలుత ఉద్యానవనం పేరుతో రియలేస్టేట్ వ్యాపారాన్ని ప్రచారం చేసుకుంటూ మరోవైపు ఫాంల్యాండ్ ముసుగులో దర్జాగా అనధికారిక వెంచర్లను నిర్వహిస్తూ వెల్మజాల గ్రామంలో ఏకంగా సుమారుగా 30 ఎకరాల భూముల్లో కుంటాల చొప్పున వందలాది మందికి తహసిల్దార్ కార్యాలయంలో పట్టాల మార్పిడి చేయించడంతో వారందరికి ప్రభుత్వం అందింపు రైతు బంధు నిధులు దర్జాగా జమ అవుతున్నట్లు సమాచారం. దీనికి తోడు చెరువు శిఖాలకు సమీపంలోనే కొంతమంది రియలేస్టేట్ వ్యాపారులు పట్టా భూములను ఖరీదు చేసుకుని చెరువు శిఖంలోని భూములను ఫ్లాట్‌లుగా కొనుగోలు చేసే లబ్ధిదారులకు పొదిషన్ చూపిస్తూ రెండు చేతుల్లా ఆదాయాన్ని అర్జిస్తున్న సంఘటనలు సైతం లేకపోలేదు. జిల్లా కేంద్రంలోని నడిబొడ్డునే ఊరచెరువులోని కోట్లాదిరూపాయలు విలువ చేసే చెరువు శిఖం భూములు దర్జాగా అన్యాక్రాంతం అవుతున్నాయని ఇరిగేషన్ శాఖ అధికారులు లిఖితపూర్వకంగా రెవెన్యూ అధికారులకు విన్నవించుకున్నా అటువైపు దృష్టిసారించకపోతున్న తీరుపట్ల అనేక అనుమానాలు తావిస్తుంది. ఇదే పరిస్థితి కొడాయిగూడెం చెరువులో నెలకొంది. గుండాల మండల కేంద్రంలోని ఒక కుంటకు సమీపంలోనే ఒక రియలేస్టేట్ వ్యాపారి సైతం కుంట శిఖం భూములను ఆక్రమించే ప్రయత్నాలు చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిబంధనలను తుంగలో తొక్కుతూ అమాయక ప్రజలను నట్టేట ముంచుతున్న రియలేస్టేట్ వ్యాపారులపై కొరడా జులుపించడంతో పాటు నీటి వనరులు రాకముందే జిల్లా పరిధిలోని ప్రభుత్వ చెరువుల, కుంటల ఆయకట్ట వివరాలపై సంబంధిత ప్రదేశాలు నిషేధ ఆజ్ఞలతో కూడిన నోటీసు బోర్డును ఏర్పాటు చేయడంతో పాటు హద్దురాళ్ళను ఏర్పాటు చేసి ప్రభుత్వ భూములను ఏ మేరకు కాపాడుతారో వేచిచూడాల్సి ందే.

# అస్తవ్యస్త పనులతో పొంచి ఉన్న ప్రమాదాలు











మొదటి పేజీ తరువాయి

ఇదేమిటని ప్రశ్నిస్తే మా ఇష్టం వచ్చినట్లు చేస్తాం మీరేం చేస్తారో చేసుకోండని తక్క సమాధానం చెబుతున్నారని బాటసారులు వాపోతున్నారు. నేషనల్ హైవే రోడ్డు విస్తరణ పనుల కోసం 100 ఫీట్లు ఉండవలసి ఉండగా రోడ్డు మధ్యలో నుండి అటు 50 ఫీట్లు, ఇటు 50 పీట్లు తీయవలసి ఉన్నప్పటికీ కొన్నిచోట్ల 50 ఫీట్ల కంటే క్కువలోనే మోరీలు పోస్తున్నారని, ఇదేమిటని ప్రశ్నిస్తే ఇది ఇలాగనే చేస్తామని కాంట్రాక్టర్ వాళ్ళు చెప్తున్నారని ఇక్కడ ప్రజలు చెప్తున్నారు. అదే కాకుండా నెలలకొద్దీ ఇండ్ల ముందు మోరీలు తీసి ఉండడంతో ఇండ్లకు పోవడానికి రావడానికి ఇబ్బందులు కలుగుతున్నాయని ఇంటి యజమానులు చెప్తున్నారు. ఇంటి యజమానులు రోడ్డు విస్తరణ పనులపై మోరీలపై మట్టిగుడుపాలంటే. ఇటు మునిసిపాలిటీ, గ్రామపంచాయతీ వారికి చెప్పిన ప్రయోజనం లేకుండా పోతుందని గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఎవరికీ చెప్పాలో ఏమి చేయాలో తోచక అయోమయం స్థితిలో ఉన్నామని ప్రజలు చెప్తున్నారు. నెలలు గడుస్తున్నా రోడ్డుకు పనులు కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వారు చెప్తున్నారు. అదే కాకుండా తీసిన మట్టిని మరలా పోస్తూ రోడ్డును గట్టి వరకు తీయకుండా వారి ఇష్టానుసారంగా పోస్తూ చౌడు బంక మట్టి పొయ్యడం వల్ల రోడ్డు తొందరగా పాడయ్యే అవకాశం ఉందని ఇక్కడ ప్రజలు చెప్తున్నారు. ఇలాంటి మొరంతో రోడ్డుకు పోయడం వల్ల ఫ్యూచర్లో ఈ రోడ్డు తొందరగా కొట్టుకపోయే పరిస్థితి ఎదురవుతుందని ప్రజలు చెప్తున్నారు.. వలిగొంట టు తొర్రూర్ హైవే రోడ్డు విస్తరణ పనులలో ఎక్కడికక్కడ గుంతలు తీసి వదిలేయడంతో ఇ్టం వచ్చిన చోట గుంతలు తీయడంతో అదే కాకుండా రోడ్డుపై కంకర కుప్పలు పోయడంతో సమయానుకూలంగా కంకరను పేర్చికా పోవడంతో తిరుమలగిరి వద్ద ప్రమాదాలకు గురై ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని ఇక్కడ గ్రామాల ప్రజలు చెప్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులు కాంట్రాక్టర్లు వారి ఇష్టం వచ్చినట్టు పనులు చేయడంతో నాసిరకం పనులు కావడంతో త్వరలోనే పాడే అవకాశం ఉందని ఇక ప్రజలు చెప్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఎప్పటికప్పుడు పరిరక్షణ చేస్తూ నాసీరకం పనులు కాకుండా నాణ్యమైన పనులు చేయించాలని నేషనల్ హైవే అథారిటీస్ అధికారులు ఈ గ్రామాల ప్రజలు కోరుతున్నారు..

## మోరీలను త్వరగా పూర్తి చేయాలి....

రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసిన మోరీలను వెంటనే పూర్తి చేయాలని మోరీల వెంట తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో ఇండ్లకు నల్లాలు ఏర్పాటు చేసినటువంటి మోరీలు తీస్తుండంతో పైపులైన్లు పగిలిపోయి రెండు మూడు నెలలు కావస్తున్నప్పటికీ తిరిగి పైపులైన్లు వేయక నల్ల కలెక్షన్ లేక ప్రజలు నీటికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే తిరిగి నల్ల కలెక్షన్‌ల కోసం కొత్త పైపులైను ఏర్పాటు చేసి వారి నల్లాలను పునర్ధించాలని వారు మున్సిపాలిటీ అధికారులను, రోడ్డు కాంట్రాక్టర్లను కోరుతున్నారు. నాసిరకం రోడ్డు విస్తరణపై నేషనల్ హైవే ఎస్ఈ వివరణ కోరగా ఫోను నేషనల్ హైవే డితో మాట్లాడి చెప్తానని ఆయన సమాధానం ఇచ్చారు.

# తండ్రి ఆస్థికోసం కోర్టుకెక్కిన తోబుట్టువులు

### తీవ్ర మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్న సోదరుడు..

### కేసు కొట్టివేస్తేనే అంత్యక్రియలు చేస్తామని భీష్మించిన మృతుని కుటుంబ సభ్యులు

### ఎట్టకేలకు మూడు రోజుల తర్వాత అంత్యక్రియలు పూర్తి

చౌటుప్పల్, జూన్ 11 ప్రభాతవార్త



యాదా ద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో తండ్రి ఆస్థిలో తమకు వాటా కావాలంటూ తోబుట్టువులు కోర్టులో కేసు వేయడం తో మనస్థాపానికి గురైన వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పంతంగి గ్రామానికి చెందిన చీరిక నర్సి రెడ్డికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కలరు. పెద్ద కుమారుడు చీరిక హన్మంతారెడ్డి(49) హైద్రాబాద్‌లో నివాసం ఉంటూ ప్రైవేటు బస్సు డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. చిన్న కుమారుడు కరుణాకర్‌రెడ్డి ఊరిలోనే ఉంటూ వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇద్దరు కుమార్తెల వివాహం చేశాడు. తండ్రి నరి ్స రెడ్డి పోస్టల్ శాఖలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన అనంతరం గత మూడేళ్ల క్రితం ఆత్మహత్య చేసుకున్నాడు. అతడి పేర ఉన్న 7.24 ఎకరాల్లో తమకు వాటా కావాలంటూ కుమార్తెలు సైతం కోర్టులో కేసు వేశారు. కేసు విషయంలో గత మూడు రోజుల క్రితం గ్రామానికి వచ్చిన మృతుడు హన్మంతరెడ్డి గ్రామస్తులతో కలిసి మాట్లాడారు. తీవ్ర మనస్థాపానికి గురై ఇంట్లో దూలానికి ఉంగీతో శనివారం రాత్రి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్తులు సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలికి వచ్చి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చౌటుప్పల్ ఆస్పత్రికి తరలించారు. తన బర్త చనిపోవడానికి కారణం ఆడ పడుచులు, మరిది కరుణాకర్‌రెడ్డిలే కారణమంటూ మృతుడి భార్య స్వప్న పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గ్రామస్తులతో కలిసి తోబుట్టువులు, సోదరుడు తమపై పెట్టిన కేసు వాపసు తీసుకోవాలని మృతుడి భార్యపై ఒత్తిడి తీసుకువచ్చారు. ఈ విషయంపై కోర్టులో కేసు వాపస్ తీసుకుంటేనే తన భర్త అంత్యక్రియలు నిర్వహిస్తామని స్వప్న తాలుక బంధువులు తెల్చి చెప్పడంతో మూడు రోజుల పాటు మృతదేహం మర్చురీలోనే ఉండాల్సి వచ్చింది. కేసు ఉప సంహరణకు అంగీకరించడంతో మంగళవారం ఆడ పడుచులు కేసు ఉప సంహరించుకోవడంతో సాయంత్రం పోస్టుమార్టం నిర్వహించి గ్రామంలో అంత ్యక్రియలు నిర్వహించారు.

# చౌటుప్పల్ ఆస్పత్రి సూపరిండెంట్‌పై ముగిసిన విచారణ

చౌటుప్పల్, జూన్ 11 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని ప్రభుత్వ ఆస్పత్రి సూపరిండెంట్ డా॥అలివేలుపై వచ్చిన ఆరోపణలపై రాష్ట్ర ఆరోగ్యశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు మంగళవారం నల్లగొండ జిల్లా డిఎంహెచ్ఓ మాతృ ఆస్పత్రిని సందర్శించి విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఆస్పత్రిలో పనిచేస్తున్న వైద్యులను, సిబ్బందిని, హౌజ్ కీపింగ్ సిబ్బందిని వేర్వేరుగా విచారణ చేపట్టి పలు అంశాలపై వివరాలను సేకరించారు. గతంలో ఇక్కడ వైద్యునిగా విధులు నిర్వహిస్తున్న సుధాకర్ మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించ దంతో విధులను నుంచి తొలగించారు. దీన్ని మనస్సులో పెట్టుకుని కొంత మంది ఆస్పత్రిలో పనిచేస్తున్న వారిపై సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ దుష్ప్రచారం చేస్తూ అధికారులకు పిర్యాదు చేస్తున్నారని డా॥ అలివేలు వాపోయారు.లోన విచారణ జరుతున్న సమయంలో పలువురు సిబ్బంది సుధాకర్‌పై లిఖితపూర ్వకంగా విచారణ అధికారుకలు విన్నవించారు. చౌటుప్పల్ ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బంది పనితీరుపై ప్రజా ప్రతినిధులు, ప్రజలు సైతం గుస్సుగా ఉన్నట్లు తెలియవచ్చింది. ఇదిలా ఉండగా ఉన్నతాధికారులు విచారణకు వస్తున్న సమాచారం తెలుసుకున్న సూపరిండెంట్ ఆస్పత్రి ఆవరణను రోజు మాదిరిగా రాకుండా పారిశుద్యంగా ఉంచటం పట్ల ఆస్పత్రిలోని రోగులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ కన్పించారు.

విచారణ రిపోర్టును కమిషనర్‌కు అందజేస్తా : నల్లగొండ డిఎంహెచ్ఓ మాతృచౌటుప్పల్ ప్రభుత్వ ఆస ్పత్రి సూపరిండెంట్ డా॥అలివేలుపై వచ్చిన ఆరోపణలపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టామని, విచారణలో సేకరించిన అంశాలను రాష్ట్ర కమిషనర్‌కు సమర్పించడం జరుగుతుందని విచారణ అధికారి డా॥మాతృ తెలిపారు. విచారణ అనంతరం మీడియాతో మాట్లా డుతూ ఆస ్పత్రికి వచ్చిన రోగుల నుంచి డబ్బులు వసూళ్లు చేస్తున్నారని, ప్రైవేటు క్లీనిక్‌లను ఏర్పాటు చేసుకుని ప్రజలకు అందుబాటులో వైద్యులు ఉండటం లేదన్న అంశాలపై విచారణ జరిగిందన్నారు. తదుపరి చర్యలు కమిషనర్ తీసుకుంటారన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

బీబీనగర్, జూన్ 11 ప్రభాతవార్త

జ॥ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం కల్యాణ లక్ష్మీ పథకం కింద మంజూరు అయిన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ మూలంగా ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయకుండా కొంత ఆలస్యం జరిగిందన్నారు. కోడ్ ముగిసిందని, ఇక ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. అసంపూర్తిగా మిగిలి పోయిన రోడ్లు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. మూసీ బ్రిడ్జీని పరిశీలించడం జరిగిందని, నూతన బ్రిడ్జీ పూర్తి అయ్యే లోపు పాత బ్రిడ్జీకి మరమ్మత్తులు చేపడతామన్నారు. బీబీనగర్ చెరువు అలుగు మరమ్మత్తులు చేపట్టవలసిన అవసరం ఉందన్నారు. అధికారులతో పరిశీలించి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. అదే విధంగా నియోజవకర్గంలోని పలు కాలువలకు మరమ్మతులు చేపట్టనున్నట్లు తెలిపారు. గుర్రపె డెక్క ఆకులతో కాలువలకు ఇబ్బంది కలుగుతుందని, వాటిని తొలగింపు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, తహశీల్దార్ శ్రీధర్, ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసిలు పంజాల రామాంజనేయులు, గోళి నరేందర్‌రెడ్డి, టంటం భార్గవ్, వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్, పొట్టోళ్ల శ్యామ్‌గౌడ్, పంజాల పెంటయ్యగౌడ్, సందిగారి బస్వయ్య, వివిధ గ్రామాల ఎంపిటిసిలు, నాయకులు తదితరులున్నారు.



# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు ఘన సన్మానము

బీబీనగర్, జూన్ 11 ప్రభాతవార్త

నల్లగొండ-ఖమ ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నికైన తీన్మార్ మల్లన్నను మంగళవారం ఆయన కార్యాలయంలో కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్‌గుప్తా, రాపర్తి రామకృష్ణ, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం బాల్‌రెడ్డి, తురుమిళ్ల కృష్ణారెడ్డి, బెండ ప్రవీణ్, ఎలుగల నరేందర్, బింగి చంద్రశేఖర్, సాయి తదితరులున్నారు.



## నేరాలు-దారుణాలు

# పిడుగుపాటుకు రెండు ఆవులు మృతి

పెద్దవూర, జూన్ 11 ప్రభాతవార్త:



పిడుగుపాటుకు రెండు ఆవులు మృత్యువాత పడిన ఘటన నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలంలోని గేమ్యా నాయక్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని జగ్రాతండా గ్రామంలో సోమవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే గ్రామానికి చెందిన నేనావత్ సామ్య అనే రైతు తనకు ఉన్న రెండు ఆవులను రోజులాగే పొలంలో మేపుతుండగా సుమారు మధ్యాహ్నం 3గంటల సమయంలో ఈదరుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది.ఈ క్రమంలో ఒకేసారి పిడుగు పాటుకు గురై పొలంలో మేపుతున్నా రెండు ఆవులు అక్కడికక్కడే మృతి చెందింది. సామ్య రైతు వ్యవసాయం మీదనే ఆధారపడి జీవనం సాగిస్తున్నాడు. సుమారు రూ.90వేల విలువ గల రెండు ఆవులు మృతి చెందడంతో తాను జీవనోపాధి కోల్పోయానని రైతు సామ్య కుటుంబ సభ్యులు బోరున విలపించారు. వ్యవసాయమే ఆధారంగా బ్రతుకుతున్న తనకు ప్రభుత్వమే ఆర్థిక సాయం అదించి ఆదుకోవాలని వేడుకున్నారు. మృతి చెందిన ఆవులను చూడడానికి చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి తరలి వచ్చి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వెళ్లుతున్నారు.

# దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

చౌటుప్పల్, జూన్ 11 ప్రభాతవార్త

చౌటుప్పల్ చేనేత సహకార సంఘంలో తన విధులకు ఆటంకం కలిగించి తనపై దాడికి పాల్పడిన చేనేత సంఘం సభ్యులపై పర్సన్ ఇంచార్జ్ కందగట్ల భిక్షపతి మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఉదయం 11 గంటలకు చేనేత సంఘం ముందు 20 మంది సభ్యులు తన చాంబర్‌లోకి చొరబడి తన విధులకు ఆటంకం కలిగించడంతో పాటు తనపై ధౌర్జన్యంతో దాడి చేసే ప్రయత్నం చేశారన్నారు. అక్కడే ఉన్న తమ డైరెక్టర్లు తనకు రక్షణగా నిలువడంతో తాను ప్రాణాలతో బయటపడ్డానని, దాడి చేసిన గోశిక నర్సింహా, గోశిక రవి, భాస్కర్, గోశిక పురుషోత్తం, లక్ష్మయ్య, వనం ధనుంజయ్య, గోశిక స్వామి, భిక్షపతి, గుర్రం నర్సింహా తదితరులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# డయాలసిస్ బాధితులకు ఆర్థిక సహాయం అందజేత

బీబీనగర్, జూన్ 11 ప్రభాతవార్త



బీబీనగర్ మండల కేంద్రంలోని రంగాపురంకు చెందిన కావలి నర్సింహా కుమారుడు కావలి ప్రవీణ్‌కు అనారోగ్య కారణాలతో కిడ్నీలు చెడిపోయాయి. రోజు విడిచి రోజు డయాలసిస్ చేయించుకోవాల్సిన తరుణంలో ఆ కుటుంబ పోషణ భారంగా మారింది. ఈ విషయంపై పింగల్ అన్న సేవాదళ్ ఉపాధ్యక్షులు తుమ్మల నర్సింహారెడ్డి దృష్టికి రాగా సేవాదళ్ ఆధ్వర్యంలో సమకూర్చిన రూ.20 వేల నగదును మంగళవారం పింగల్ అన్న సేవాదల్ గౌరవ అధయ క్షులు కాసుల రఘునందన్‌గౌడ్, అధ్యక్షులు ఎండి.మోయిన్, ప్రధాన కార్యదర్శి ఎలుగల నరేందర్, సభ్యులు తంగళ్లపల్లి రవి, కాసుల అజయ్‌కుమార్‌లు అందజేశారు.

## ఏఈఓల మీద సస్పెన్షన్ ఎత్తివేయాలి

కోదాడ ప్రభాతవార్త:



గ్రామాలలో వ్యవసాయ సీజన్ సమయంలో రైతులకు అనుసంధానంగా ఉండేటువంటి ఏఈఓలను సస్పెండ్ చేయటం బాధాకరమని, నీతివరులైన ఏఈఓల సస్పెన్షన్ వెనక్కి తీసుకోవాలని కోదాడ డివిజన్ వ్యవసాయ విస్తరణ అధికారులు వ్యవసాయ సంచాలకులకు మంగళవారం వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఏఈఓలు మాట్లాడుతూ.. జిలుగ విత్తనాల విక్రయాల్లో ప్రమేయం లేకున్నా కూడా మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో ముగ్గురు ఏఈఓలు జమున, దీపిక, అరవిందలను సస్పెండ్ చేయడాన్ని ఖండించారు. ఈ విషయం మీద నిష్పక్షపాతమైన విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల ఏఈఓలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పాఠశాలను పరిశీలన

మునగాల ప్రభాతవార్త:



అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలను డిపిఓ సురేష్ కుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల పూర్తిస్థాయిలో శుభ్రపరచాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారం సక్రమంగా అందిస్తున్నారా, లేదా అని అడిగి తెలుసు కున్నారు. మెనూ సక్రమంగా పాటించాలని సూచించారు. కోదండరాంపురం మిషన్ భగీరథ మొబైల్ యాప్ సర్వే జిల్లా పరిషత్ పాఠశాల అంగన్వాడీ సెంటర్లను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ భూపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు నాగరాజు, కవిత తదితరులు పాల్గొన్నారు.




## అంగన్‌వాడీ టీచర్‌ల బడిబాట

నడిగూడెం,జూన్11,ప్రభాతవార్త :



మండలంలోని సిరిపురం గ్రామంలో మూడు అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్‌లు మంగళవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామ వీధుల్లో ర్యాలీ చేపట్టారు. మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. ప్రీ స్కూల్ విద్యతో పాటు సమ తూల్యమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. పిల్లలకు, తల్లి దండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు నిర్మల, శ్రీలక్ష్మి, శైలజ, లలిత, పద్మ, ముత్తమ్మ, పాల్గొన్నారు.


# గృహజ్యోతి అందక వినియోగదారుల పాట్లు

### కంప్యూటర్ సిబ్బంది నిర్లక్ష్యం

దమ్మపేట రూరల్ ,జూన్ 11 ప్రభాతవార్త :

ఉచిత ప్రభుత్వ పథకాలు ప్రభుత్వం అందజేస్తున్నప్పటికీ వాటిని కంప్యూటర్ ద్వారా అప్లోడ్ చేసే కంప్యూటర్ సిబ్బంది మాత్రం నిర్లక్ష్యం వహించడంతో వినియోగదారులు పడరాని పాట్లు పడుతున్నారు. అర్హత ఉన్నాగానీ ఉచిత పథకాలను పొందలేక నిరుత్సాహంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనంతటికీ కారకులెవరంటే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బంది మాత్రమే అంటున్నారు బాధితులు. రోజూ కూలికి వెళితేగానీ పూట గడవని నిరుపేదలకు వందల రూపాయలలో విద్యుత్ బిల్లులు వస్తున్నాయి. అత్యంత ధనవంతులకు మాత్రం ఉచిత పథకాలు వర్తిస్తున్నాయి. ఈ తేడా ఎక్కడ ఉంది. క్షేత్రస్థాయిలో పనిచేయాల్సిన కంప్యూటర్ సిబ్బంది సక్రమంగా పనిచేయకపోవడవల్లనే అంటూ బాధితులు ఆరోపిస్తున్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో ఏఏ పథకాలు పొందాలని కోరుతున్నారో వాటిని మాత్రమే కంప్యూటర్ లో అప్లోడ్ చేయమని లబ్దిదారుల పూర్తి వివరాలను తెలుపుతూ ప్రజా పాలన దరఖాస్తులను క్యాంపుల ద్వారా సేకరించారు. వాటి గురించి




ప్రజా పాలన దరఖాస్తు రశీదు

ఎన్నో చర్చలు, మాక్ ప్రాక్టీస్‌లు, శిక్షణా తరగతులు ఇలా అనేక విధాలుగా సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. వాటిని ఏమా త్రం లెక్కచేయకుండా అప్లోడ్ చేసే సమయంలో అత్యంత నిర్లక్ష్యంతో చేయడం మూలానా ప్రతిరోజూ మండల కార్యాలయాల చుట్టూ అమాయకులు ఇప్పటికీ తిరుగుతునే ఉన్నారు. దీనిని తక్కువగా అంచనా వేస్తే పాలకులు పప్పులో కాలేసినట్లే అంటున్నారు బాధితులు. ఎందుకంటే అర్హత ఉండి కూడా ఉచిత విద్యుత్ పొందకపోతే అది పూర్తిగా ప్రభుత్వ తప్పిదమే కదా, ప్రజా ప్రతినిధులు బాధితుల గోడు పట్టించుకోకపోతే మళ్ళీ తిరోగమనం చవిచూడాల్సి వస్తుందంటున్నారు.ఒక సారి ఆధార్ నంబర్ తప్పు, మరొక సారి మీటర్ నంబర్ తప్పు, ఇంకోసారి ఆధార్‌తో ఫోన్ నంబర్ లింక్ కాలేదంటూ, ఆన్‌లైన్ పనిచేయడం లేదంటూ ఏదో ఒక సాకుతో బాధితులు మాత్రం రోజూ కార్యాలయాల చుట్టూ తిరుగుతునే ఉన్నారు. అంతేగాక ఇచ్చిన జిరాక్స్ కాగితాలు కనిపించడం లేదు, మరొక సెట్ తీసుకురావాలంటూ బాధితులపై మరికొంత అధిక భారం వేస్తూ తాత్కాలిక ఆనందాన్ని పొందుతున్నారని బాధితులు గొల్లుమంటున్నారు. ఈ విషయంపై స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించాలని బాధితులు కోరుతున్నారు.

## పాఠశాలకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

నడిగూడెం,జూన్11,ప్రభాతవార్త :



మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలకు మంగళవారం మండల ఎమ్మార్సీ కేంద్రం నుంచి పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎమ్మార్సీ నుంచి పాఠ్యపుస్తకాలను, నోట్ పుస్తకాలను తీసుకున్నారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఉచితంగా నోట్ పుస్తకాలను కూడా అందజేశారు. నేడు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ కో.ఆర్డినేటర్ నాగరాజు, సీఆర్‌పీలు గోవర్ధన్, గురుస్వామి, అంజన్, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో స్పాట్ అడ్మీషన్‌లు

నడిగూడెం,జూన్11,ప్రభాతవార్త :

మండలంలోని కరివిరాల మోడల్‌స్కూల్‌లో ఆరు నుంచి 10వ తరగత వరకు ఖాళీగా ఉన్న సీట్లకు, ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరంలో చేరేందుకు స్పాట్ అడ్మిషన్‌లు జరుగుతున్నట్లు ప్రిన్సిపల్ షరీఫ్ తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరే బాలికలకు హాస్టల్ వసతి సౌకర్యం ఉన్నట్లు తెలిపారు. ఆరు నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు మాత్రమే స్పాట్ అడ్మిషన్‌లు జరుగుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జిల్లాలో ఇద్దరు సీఐల బదిలీలు

కొత్తగూడెం క్రైం, జూన్ 11 – ప్రభాతవార్త:

మల్టీ జోన్ వన్ పరిధిలో పనిచేస్తున్న 13 మంది ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ ఐజీపీ ఏవీ రంగనాథ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపధ్యంలో జిల్లాలో పనిచేస్తున్న ఇద్దరు సీఐలను బదిలీ చేయడం జరిగింది. ఇల్లెందు ఎస్‌హెచ్‌వోగా పనిచేస్తున్న టి.కరుణాకర్‌ను బదిలీచేస్తూ మల్టీజోన్1 ఐజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అదే విధంగా పాల్వంచ సీఐగా విధులు నిర్వహిస్తున్న వి.వినయ్‌కుమార్‌ను కూడా మల్టీ జోన్1 ఐజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. అయితే పాల్వంచ సీఐ స్థానంలో ఖమ్మం సీఎస్‌బీ 3గా పనిచేస్తున్న సతీష్‌ను నియమించారు.

## ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ప్రారంభం

కార్పొరేషన్, జూన్ 11, ప్రభాతవార్త:

ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఖాజీపుర ఖమ్మం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొన్నారు. అయిదేళ్ల వయసున్న పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని ప్రభుత్వ పాఠశాలకు పంపించేలా తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు. మన ఊరు మన బడి పనులతోపాటు పాఠశాలలో తాగునీరు,మరుగుదొడ్లు, ఫ్యాన్లు, సౌకర్యాలను మేయర్ అడిగి తెలుసుకున్నారు. 26వ డివిజన్‌లో ఉపాధ్యాయులు ఇంటికి వెళ్లి పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతిన నుండి 10వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం రుచికరమైన, నోట్‌బుక్స్, 2జతల యూనిఫామ్, అనుభవం కల్గిన నిష్ణాతులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన



నిర్వహించబడునని కరపత్రం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్.నారాయణ, ప్రభుత్వ ప్రాథమిక ప్రధానోపాధ్యాయులు ఎమ్.రవి, ఏఏపిసి చైర్‌పర్సన్ ఫాతిమా, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో పాఠశాలల ప్రారంభం

**నడిగూడెం,జూన్11,ప్రభాతవార్త :** వేసవి సెలవుల అనంతరం మండలంలో నేడు పాఠశాలలు పండుగ వాతావరణంలో పునఃప్రారంభించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో మామిడి తోరణాలను ఆకర్షణీయంగా అలంకరించి పాఠశాలల్లోని తరగతి గదులను పరిసరాలను, పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకుంటున్నారు. అదేవిధంగా ప్రతి పాఠశాలలో యూనిఫాం, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారు. మూతపడిన పాఠశాలలను సైతం తెరిపించేందుకు అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు చర్యలు తీసుకుంటున్నారు. పండుగ వాతావరణంలో పాఠశాలలను పునఃప్రారంభించనున్నారు.

## నల్లగొండ




# అనుమతి లేకుండా నడిపిస్తున్న ఎస్పీఆర్ పాఠశాలను రద్దు చేయాలి



**కొండమల్లేపల్లి, జూన్ 11 ప్రభాతవార్త:**
కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ అనుమతి లేకుండా నడిపిస్తున్న ఎస్పీఆర్ ప్రైవేట్ పాఠశాలలను రద్దు చేయాలని పాఠశాల దగ్గర విద్యార్థి సంఘాలు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మట్లాడుతూ ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా పాఠశాల యాజమాన్యం విద్యార్థులను చేర్చుకుంటున్నారని వేల రూపాయల ఫీజులను వసూలు చేస్తున్నారని ఆరోపించారు. పాఠశాలకు సంబంధించిన అనుమతులు ప్రిన్సిపల్ సెక్రటరీ పాఠశాలకు ఫైర్, ఎన్ఓసీ, గ్రామపంచాయతీ అనుమతి లాంటివి ఏమి రాకున్నా యజమాన్యం నడపడం సరైంది కాదని, విద్యాశాఖ అధికారులు యజమాన్యాలతో కుమ్మకై విచ్చలవిడిగా అనుమతులు ఇస్తున్నారని, విద్యార్థులు జీవితాలతో చెలగాట మాడుతున్నారని అన్నారు. జీవో నెంబర్ 46ని ప్రకారం యాజమాన్యం అన్ని రకాల అనుమతులు తెచ్చుకకోవాలని అధికారులు వెంటనే స్పందించి పాఠశాలను రద్దు చేయాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వలమల్ల ఆంజనేయులు, ముదిగొండ మురళీకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యాక్షులు రమావత్ లక్ష్మణ్ నాయక్, డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్, ఏబీవీపీ జిల్లా నాయకులు అఖిల్, ఆకాష్, వైఎస్ఆర్ విద్యార్థి సంఘం నాయకులు సిరాజ్ఖాన్, విద్యార్థి రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షులు కేతావత్ బాబురామ్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులు కాట్రావత్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత సహకార సంఘం ముందు కార్మికుల ధర్నా



**చౌటుప్పల్, జూన్ 11 ప్రభాతవార్త**
చౌటుప్పల్ చేనేత సహాకర సంఘంలో జరుగుతున్న అవినీతిపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి చేనేత కార్మికులకు చేతినిండా పని కల్పించాలని కోరుతూ చేనేత సహకార సంఘం ముందు అఖిల పక్షం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ చేనేత కార్మికులకు చేతినిండా పని కల్పించకుండాఇ వారికి తెలిసిన వారికి మాత్రమే పని కల్పిస్తూ ఎవ్వరికి తెలియకుండా కమిటీ సభ్యులు, కొత్త ఆర్డర్ పారాలను నమోదు చేసుకున్నారన్నారు. చేనేత సహకార సంఘంకు చెందిన ఆస్తులను అమ్మటానికి ప్రయత్నిస్తున్నారని, ఈ విషయాలపై నిలదీస్తున్న కార్మికులపై దౌర్జన్యంగా అహాంకారపూరితంగా ప్రవర్తిస్తున్నారన్నారు. అవినీతిపై జిల్లా అధికారులు విచారణ చేపట్టేంత వరకు వేచి చూడకుండా వాటా ధనాన్ని కొట్టుకోవడం జరుగుతండుదన్నారు. చేనేత సహకార సంఘం పర్సన్ ఇంచార్జీ కందగట్ల బిక్షపతి వాటా ధనాన్ని కొట్టుకోవడం సరికాదని కార్మికులు నిలదీయగా వారిపై కేసులు నమోదు చేయడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో గోశిక స్వామి, గుర్రం నర్సింహా, గోశిక భిక్షపతి, గోశిక రవి, గోశిక పురుషోత్తం , వనం ధనుంజయ్య, సుంకి రవి, కర్నాటి జనార్ధన్, గోశిక నర్సింహా, గోశిక భాస్కర్, జెల్లా నారాయణ, గోశిక లక్ష్మయ్య, బత్తుల సుదర్శన్, బాల్యం చంద్రయ్య, గోలి శ్రీనివాస్, గుర్రం మారయ్య, బడుగు కృష్ణ, కడవేరు శంకరయ్య, గోశిక నర్సింహా, గుర్రం వెంకటేశం, గోశిక భాస్కర్, అప్పం జనార్ధన్ తదితరులున్నారు.

# మైసమ్మ ఆలయంలో మొక్కులు తీర్చుకున్న చంద్రబాబు అభిమానులు

**చౌటుప్పల్, జూన్ 11 ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నాలుగో సారి సిఎంగా పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న తరుణంలో దండుమల్కాపురంకు చెందిన దేశ శ్యామ్సుందర్ ముదిరాజ్ మంగళవారం ఆందోళ్ మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వంద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో దేప నాగేష్, మునుకుంట్ల నర్సింహా, బుర్ర ముత్యాలు, పబ్బు శ్రీనివాస్, ఎండి.సాదిక్, ముదిగొండ రమేష్, సిల్వేరు భిక్షపతి, ముదిగొండ వెంకటేశం, రాచర్ల ఈశ్వర్, దౌడి లింగస్వామి, సత్యబోయిన మల్లేశం, గుండ్ల లింగస్వామి, చందుపట్ల సాయి, శ్రీను తదితరులున్నారు.




# సిపిఎం జిల్లా శిక్షణా తరగతులను జయప్రదం చేయండి : జహాంగీర్

**చౌటుప్పల్, జూన్ 11 ప్రభాతవార్త**



భువనగిరి జిల్లా కేంద్రంలో ఈ నెల 15,16వ తేదీల్లో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా క్లాసులను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహాంగీర్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్లో ఆకుల ధర్మయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ శిక్షణ తరగతులకు ప్రతి కార్యకర్త హాజరై జయప్రదం చేయాలన్నారు. ఈ సందర్భంగా శిక్షణా తరగతుల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి.పాషా, బండారు నర్సింహా, అవ్వారి రామేశ్వరి, మాటూరి బాలరాజు, దండ అరుణ్కుమార్, బత్తుల దాసు, గోశిక కరుణాకర్, ఉప్పాగుల శ్రీను, రమేష్, పాములపల్లి స్వామి, చికూరు ఈదయ్య, మొగుదాల రాములు, కంచర్ల స్వామి, బొమ్మకంటి కృష్ణ, ఎండి.జానీ, సప్పిడి శ్రీనివాస్రెడ్డి తదితరులున్నారు.

# ఫోటో గ్రాఫర్పై దాడి హేయమైనది

**చౌటుప్పల్, జూన్ 11 ప్రభాతవార్త**



సంస్థాన్నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో ఫోటో గ్రాఫర్పై దాడి హేయమైందని, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం చౌటుప్పల్ ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తోర్పునూరి సాయిలు మాట్లాడుతూ దాడి చేసిన ఘటనలో గాయపడిన ఫోటో గ్రాఫర్ లింగస్వామికి ప్రతి ఒక్కరం అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు విశ్వనాథ్ చంద్రశేఖర్, చింలత గణేష్, మెట్టు రామ చంద్రారెడ్డి, కాటం రాజు, వనం రుషి, రోషనగారి రాఘవేంద్ర, కత్తుల ప్రవీన్, కందగట్ల కృష్ణ, బీమనపల్లి బలరాం, పగడాల శంకర్, ఎంఎస్ఆర్.రవి, భారత మధు, పల్లెర్ల సుజిక్, మాధవాచారి, నాని, దేశగోని రాజు, బొడిగె ప్రభాకర్, జాజుల రామకృష్ణ, నల్లంకి మహేష్, వంశీ, నిశాంత్, కత్తుల రవి తదితరులున్నారు.

# గృహజ్యోతి పథకం ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి



**కొండమల్లేపల్లి, జూన్ 11 ప్రభాతవార్త:**
మండలంలోని ప్రజలు గృహజ్యోతి పథకం కింద కరెంట్ జీరోబిల్ కానీ వారు ఎవరైనా ఉంటే మీ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కరెంటు బిల్ పేపర్, ప్రజా పాలన రశీదు జీరాక్స్లను కొండమల్లేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో నమోదు చేసుకోవాలని వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు తెలిపారు.

# బిజెపి నాయకుడు సుదర్శన్గౌడ్ మృతి

**రామన్నపేట, జూన్11 ప్రభాతవార్త**



మండలంలోని బోగారం గ్రామానికి చెందిన బి.జె.పి సీనియర్ నాయకులు కూనూరు సుదర్శన్గౌడ్ గుండెపోటుతో మృతి చెందగా మంగళవారం మాజీ ఎం.పి.టి.సి, సింగిల్విండో డైరెక్టర్ కన్నెగంటి వెంకటేశ్వరాచారి నేతృత్వం లో ఆ పార్టీ మండల నాయకులు సుదర్శన్ మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. 5000రూపాయలను మృతుడి కుటుంబసభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ పరంగా ఏ కార్యక్రమం చేపట్టినా సుదర్శన్ మందుండి చురుగ్గా పాల్గొనేవాడని గుర్తు చేశారు. ఈ విషయాన్ని మాజీ ఎం.పి బూర నర్సయ్యగౌడ్కు సమాచారం అందివ్వగా బాధిత కుటుంబానికి అండగా ఉంటానని తమ సానుబూతిని వ్యక్తం చేసినట్లు చారి తెలిపారు. అనంతరం జరిగిన అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్ము యాదయ్య, సింధం లింగయ్య, కొడాలి వెంకటేష్, సుర్వి హరిబాబు, గుండాల అంజయ్య, నకిరెకంటి సుదర్శన్, ఏలూరి రవి, రాజన్నగారి రమేష్, చంద్రగిరి వెంకటేష్, కర్నాటి నరేష్, రాపోలు రమేష్, రచ్చ ఆనంద్, మద్దెపూరి ఐలయ్య పాల్గొన్నారు.

# తండ్రికి తలకొరివి పెట్టిన తనయురాలు

**రామన్నపేట, జూన్11 ప్రభాతవార్త**



మండలంలోని బోగారంకు చెందిన కూనూరు సుదర్శన్గౌడ్ గుండెపోటుతో మృతి చెందగా ఆయన కుమారులు లేనందున కుమార్తె భాగ్య మంగళవారం అంత్యక్రియలు నిర్వహించి తండ్రికి తలకొరివి పెట్టింది. ఈ సందర్భంగా తాజా మాజీసర్పంచి అంతటి పద్మారమేష్గౌడ్ 10,000 రూపాలయను ఆర్థిక సహాయం బాదిత కుటుంబసభ్యులకు అందివ్వగా, బి.జె.పి గ్రామశాఖ నుండి 10,000 రూపాయలను, ప్రముఖ వ్యాపారవేత్త కాంగ్రేస్ నాయకులు కూనూరు సాయికుమార్గౌడ్ 10,000 రూపాయలను ఆర్థిక సహాంగా అందించారు.

# ఎల్లమ్మ తల్లికి మొక్కు చెల్లించిన చంద్రబాబు భక్తుడు



**రఘునాథపల్లి, జూన్ 11 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అఖండ విజయం సాధించిన సందర్భంగా జనగామ జిల్లా రఘునాథపల్లి మండలకేంద్రంలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో టీడీపీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఎస్‌కె.రాజు మంగళవారం నూట ఒక్క కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. గతంలో వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబునాయుడి అక్రమ అరెస్టును నిరసిస్తూ రాజు రఘునాథపల్లి మండలం నుంచి గతసంవత్సరం 2023, అక్టోబరు 7న రాజమండ్రి వరకు సైకిల్‌యాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా మండలకేంద్రంలోని ఎల్లమ్మ ఆలయంలో ఏపీ రాష్ట్రంలో టీడీపీ విజయం సాధిస్తే నూట ఒక్క కొబ్బరికాయలు కొడతానని ఆయన మొక్కుకున్నట్లు తెలిపి చెల్లించానన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బొక్క రాంచంద్రయ్య, ఎడ్ల మల్లేశ్, ఉమ్మగోని నర్సయ్య, ఎండి.జహంగీర్, దశరథ, గండికోట యాదగిరి, మాల మల్లేశం, మరాఠి వీరస్వామి, కొంగరి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్‌మేళాలో ఎంపికైన వారికి ఈనెల 14న ఇంటర్వ్యూ

**జనగామ టౌన్, జూన్ 11 ప్రభాతవార్త :**



యస్ బ్యాంక్ హైదరాబాద్ సీనియర్ ఆఫీసర్స్ ఉద్యోగాలకు నిర్వహించిన జాబ్‌మేళాలో రాతపరీక్ష ద్వారా ఎంపికైన 49మంది అభ్యర్థులకు ఈనెల 14న హైదరాబాద్‌లో ఇంటర్వ్యూ న్విహించబడుతుందని జిల్లా ఉపాధి అధికారిణి సిహెచ్.ఉమారాణి తెలియచేశారు. మంగళవారం జనగామ జిల్లా ఉపాధికార్యాలయం వారి ఆధ్వర్యంలో జనగామ జిల్లాకేంద్రంలోని సిద్దిపేట రోడ్డులోగల ఏకశిల ప్రైవేటు ఐటీఐ లో యస్ బ్యాంక్ హైదరాబాద్ సీనియర్ ఆఫీసర్స్ ఉద్యోగాలకోసం ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన ఇంటర్వ్యూలో 105మంది అభ్యర్థులు పాల్గొనగా ఇందులో మొదటి రౌండ్ రాత పరీక్ష ద్వారా 49మందిని ఎంపిక చేశారు. ఎంపికైన అభ్యర్థులకు చివరి రౌండ్ ఇంటర్వ్యూను ఈనెల 14వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జాబ్‌మేళ కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారిణి సిహెచ్.ఉమారాణి, యస్‌బ్యాంక్ హైదరాబాద్ తరుపున టైమ్స్‌ప్రో బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటీవ్ బి.కుమార్, ఏకశిల ప్రైవేటు ఐటీఐ ప్రిన్సిపాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో ఐరన్ లెగ్ పాడి కౌశిక్..

### -పాస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్

**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 11 ప్రభాతవార్త :**



తెలంగాణరాష్ట్ర సమితి ఆవిర్భావం నుంచి పార్టీలో పనిచేసిన కార్యకర్తలను పక్కనపెట్టి హుజురాబాద్‌లో ఆత్మహత్య పేరుతో చావుతప్పి లొట్టబోయినట్లు గెలిచిన కౌశిక్‌ను కేసీఆర్ టైగర్ గా సంబోధించడం వల్లనే పార్లమెంట్‌లో కొట్లాడి తెచ్చిన బీసీ బిడ్డ పొన్నం ప్రభాకర్‌పై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని పాస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ దుయ్యబట్టారు. మంగళవారం కేయూలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ నాడు తెలంగాణ అంటే కేసీఆర్, కేసీఆర్ అంటే తెలంగాణ ఉన్న పార్టీలో కుటుంబ పాలనను వ్యతిరేకించినందుకు ఈటెల రాజేందర్‌ను గెలవడానికి ఐరన్ లెగ్ పాడి కౌశిక్ లాంటి ఉద్యమ ద్రోహులను ప్రోత్సహించి హుజురాబాద్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ పతనానికి బీజం వేసుకున్నారని, జాతీయస్థాయిలో పేరు ప్రతిష్టలు సంపాదించి రాష్ట్ర మంత్రిగా తెలంగాణ ప్రజల మన్ననలు పొందుతున్న పొన్నం ప్రభాకర్ ఎదుగుదలను ఓర్వలేక అక్కసుతో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ విమర్శలకు దిగడం దిగజారుడు తనానికి పరాకాష్ట అని, ఇటువంటి ఐరన్ లెగ్ నాయకుల వల్ల ఇప్పటికే బీసీలకు దూరమై అధికారం కోల్పోయిన కేసీఆర్ స్థాపించిన పార్టీ ఎగ్జిట్ అయ్యే రోజులు దగ్గరలోనే ఉన్నాయని మల్లేశ్వర్ జోష్యం చెప్పారు. గతంలో రాజకీయ పార్టీల్లో ఐరన్ లెగ్‌లను ప్రోత్సహించిన ఆయా పార్టీలు భ్రష్టు పట్టి పోతాయనేదానికి ఆంధ్రప్రదేశ్ ఎన్నికలే ఉదాహరణ అంటూ అభిప్రాయపడ్డారు. 23సంవత్సరాల అనుభవం గల బీఆర్ఎస్ పార్టీకి టైగర్లు ఎవరు..? గోడమీద పిల్లులు ఎవరు ? అనేది తెలియనంతకాలం అట్టడుగు వర్గాలు దూరమవడం ఖాయం అన్నారు. ఇప్పటికే కేసీఆర్ కోటరీ కారణంగా తెలంగాణ సమాజం ఈసడించుకొని పార్లమెంట్ ఎన్నికల్లో కర్రు కాల్చి వాతపెట్టిన విషయం గుర్తెరుగితే మంచిదని సంగని మల్లేశ్వర్ హితబోధ చేశారు. సమావేశంలో పాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ చందా మల్లయ్య, పాస్ రాష్ట్ర నాయకులు బూర విద్యాసాగర్, మెరుగు బాబుయాదవ్, జిల్లా ప్రధాన కారయదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు వంగల సుధాకర్ పాల్గొన్నారు.

## మహాజ్ఞాన సమ్మేళన పోస్టర్ ఆవిష్కరణ

**దంతాలపెల్లి,జూన్ 11,ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద మహాజ్ఞాన సమ్మేళన పోస్టర్‌ను మహాజ్ఞాన సమాజం మండల అధ్యక్షులు మిడుతపల్లి వెంకన్న చేతుల మీదుగా మంగళవారం పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....బాబాసాహేబ్ భారత రాజ్యాంగం గురించి ప్రతి భారతీయుడు ఖచ్చితంగా అవగాహాణ కలిగి ఉండాలని ఇది భారతీయుని ప్రథమ కర్తవ్యం అన్నారు.ఈ కార్యక్రమంలో మహాజ్ఞాన సమ్మేళన నిర్వాహాకులు,వ్యవస్థాపక అధ్యక్షులు విశ్వనాద్ గోవిఅంస,దర్శనాల శ్రవణ్,ఎన్ ఉపేందర్,హరీష్,సమారపు ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నట్టల మందు వేసుకుంటే చిన్నపిల్లల ఎదుగుదల

**దుగ్గొండి, జూన్ 11, ప్రభాతవార్త**



నట్టల మందు చిన్నపిల్లలు వేసుకుంటే పిల్లల ఎదుగుదల ఉంటుందని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశాలకు, ఏఎన్ఎంలకు జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవంపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 20న జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం జరుగుతుందన్నారు. ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల లోపు ఆల్‌బెండోజోల్(నట్టల ముందు) వేసుకోవాలన్నారు. ఈ గోలీలు వేసుకుంటే రక్తహీనత బుద్ధి మాంద్యం, కడుపులో మంట పోతాయన్నారు. పిల్లల ఎదుగుదల ఉంటుందన్నారు. నట్టల గులికలు వేసుకుంటే చిన్నపిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. సంవత్సరానికి రెండు సార్లు వేసుకోవాలన్నారు. గ్రామాల్లో ఆశాలు, ఏఎన్ఎంలు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాదులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, పీహెచ్ఎన్ మనోజ, స్టాఫ్ నర్సు మంజుల, ఏఎన్ఎంలు సరస్వతి, ప్రేమలత, రోజమ్మ, బుజ్జమ్మ, ఆశాలు పాల్గొన్నారు.

## నేడే దుగ్గొండి మండల సర్వసభ్య సమావేశం

**దుగ్గొండి, జూన్ 11, ప్రభాతవార్త**

నేడు దుగ్గొండి మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపిడివో డాక్టర్ అరుందతి అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆమె మాట్లాడుతూ సర్వసభ్య సమావేశానికి సకాలంలో అధికారులు హాజరుకావాలన్నారు.

## అనారోగ్యంతో ఆటో కార్మికుడు మృతి

**చెన్నారావుపేట, జూన్ 11, ప్రభాతవార్త**



అనారోగ్యంతో ఆటో కార్మికుడు మృతిచెందిన సంఘటన మండల కేంద్రం చెన్నారావుపేటలో మంగళవారం నెలకొంది. గ్రామానికి చెందిన హంస శ్రీనివాస్ ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించు కుంటాడన్నారు. ఇటీవలే ఇతను అనారోగ్యానికి గురయ్యాడన్నారు. వెంటనే చికిత్స నిమిత్తం నర్సంపేటలోని ప్రైవేటు ఆసుపత్రికి తరళించారన్నారు. ఆరోగ్యం విషమించి చికిత్స పొందుతూ మృతిచెందాడన్నారు. మృతుడికి భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు.

**-తోటి ఆటో కార్మికుల సంతాపం....**

కాగా విషయం తెలుసుకున్న తోటి ఆటో కార్మికులు అక్కడికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమతో పాటు నిత్యం ఉండే శ్రీనివాస్ మృతి విచారకరమని వారు పేర్కొన్నారు. పరామర్శించిన వారిలో ఆటో యూనియన్ సంఘం అధ్యక్షుడు గుర్రం బిక్షపతి, ఉపాధ్యక్షుడు వైనాల రాజేష్, బాష, సిద్ద ఉపేందర్, వల్ల ఉప్పలయ్య, ననుమాస రాములు, గంప సారయ్య, రాజు, రమేష్, రవి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**రఘునాథపల్లి, జూన్ 11 ప్రభాతవార్త :**



ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు బి.మనోహర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కరచారి అన్నారు. ప్రొ.జయశంకర్ బడిబాట కార్యక్రమం రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామంలో 6వ రోజు మంగళవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని ఇంటింటా సందర్శనలో భాగంగా బడిబయటి పిల్లలను గుర్తించి ప్రాథమిక, ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో చేర్పించుటకై తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్నివసతులు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులను వివరిస్తూ విద్యార్థుల పేర్లు నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రఘునాథపల్లి కాంప్లెక్స్ సీఆర్పీ ఎడ్ల కనకయ్య, ఉపాధ్యాయులు వి.గౌరీశ్వరి, గ్రామ కారోబార్ కొయ్యడ బిక్షపతి, అంగన్‌వాడీ టీచర్స్ రజిత, యాదలక్ష్మి, లావణ్య, స్కూల్ చైర్మన్స్ ఎం.ఇందిర, సిహెచ్.సంధ్యారాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైలుకిందపడి వ్యక్తి ఆత్మహత్య

**రఘునాథపల్లి, జూన్ 11 ప్రభాతవార్త :**



రైలుకిందపడి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రఘునాథపల్లి మండలం నిడిగొండ రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జివద్ద మంగళవారం చోటుచేసుకుంది. రైల్వే జీఆర్‌పీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల నాసపూర్కు చెందిన సుంకరి రవికుమార్ (31) గుర్తుతెలియని రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న జీఆర్పీ హెడ్‌కానిస్టేబుల్ రమణారెడినడ, కానిస్టేబుల్ సుదర్శన్, నరేష్ సందర్శించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

# సింగరేణిలో వారసుల జీవితాలకు కొత్త ఉషోదయం

### వయో పరిమితిని 35 నుంచి 40 ఏళ్లకు పెంపు
### లబ్ధిపొందనున్న 300 మంది నిరుద్యోగులు
### సింగరేణిలో అమలైన ఎన్నికల హామీ

*భూపాలపల్లి, ప్రభాతవార్త*

సింగరేణిలో కారుణ్య నియామకాల కోసం ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల వయోపరిమితి 35 సంవత్సరాలు దాటి ఉద్యోగాన్ని కోల్పోతున్న వారికి యాజమాన్యం తీపి కబురు అందించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కమల్లు సింగరేణి కార్మికులకు ఇటీవల ఇచ్చిన హామీ మేరకు కారుణ్య నియామకాల్లో గరిష్ట వయో పరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచుతూ సింగరేణి యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సోమవరాం సాయంత్రం సీఎండీ ఎన్ బలరాం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. దాదాపు దశాబ్ద కాలంగా వయో పరిమితి నిభంధన వలన వందలాది మంది అభ్యర్థులు ఉద్యోగ అవకాశాలను అందుకోలేకపోయారని, సుధీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ అంశంపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఇటీవల హైదరాబాద్ విగ్రహ ప్రాంగణంలో బదిలీ వర్కర్‌లకు అపాయింట్‌మెంట్ ఆర్డర్‌లు ఇస్తున్న క్రమంలో సీఎం, డిప్యూటి సీఎం సూచించారు. ఈ విషయంలో కూలంకషంగా చర్చించిన సింగరేణి బోర్డు ఆఫ్ డైరెక్టర్‌ల సమావేశంలో ఒప్పించి సానుకూల నిర్ణయం తీసుకున్నట్లు సీఎండీ పేర్కొన్నారు. 2018 మార్చి 9వ తేది నుండి ఈ గరిష్ణ పరిమితి సడిలింపు స్కీంపు వర్తింపచేస్తామని తెలియజేశారు. దీనివల్ల ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న 300 మందికి తక్షణమే ప్రమోజనం చేకూరనుంది. గరిష్ట వయోపరిమితి దాటిన వాళ్లు సింగరేణిలో ఉద్యోగం పొందటం కోసం నకిలీ దృవీకరణ పత్రాలను తయారు చేసి తప్పుడు మార్గాలను అన్వేశించటం జరుగుతోందని, దాని వల్ల విజిలెన్స్ కేసులు ఎదుర్కోవటంతో పాటు బెనిఫిట్స్‌ను కోల్పోతున్నారని, వయోపరిమితి పెంపుతో తప్పుడు మార్గాలను ఆశ్రయించరాదని పేర్కొన్నారు. 40 ఏళ్లకు సవరించబడిన ఉత్తర్వుల ప్రకారం అర్హులైన వారికి వెంటనే ఉద్యోగాలు కల్పించటం జరుగుతుందని సంస్థ సీఎండీ ఎన్ బలరాం పేర్కొన్నారు. ఇందుకోసం ఆయా అభ్యర్థులు సంబందిత ఏరియాల్లో ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. అయితే ఇప్పటికే ఉద్యోగానికి బదులు ఏక మొత్తంను తీసుకన్న వారికి కానీ, అర్హులైన వేరే వారసునికి ఉద్యోగం పోందిన వారు కానీ ఈ కొత్త సవరణ ప్రకారం తిరిగి ఉద్యోగం పొందే అవకాశం లేదని స్పష్టం చేశారు. గరిష్ట వయోపరిమితిని పెంచటం వలన అనేక మంది కార్మిక కుటుంబాలకు ప్రయోజనం పొందుతారని, తమ డిమాండ్‌ను పరిశీలించి సానుకూల ఉత్తర్వులను జారీ చేసినందున గుర్తింపు (ఏఐటియుసి), ప్రాతినిద్య( ఐఎన్‌టియుసి) సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు

# అనుమతి లేని తరగతులకు పాఠశాలల ప్రచారం

### -చూసిచూడనట్లు వ్యవహరిస్తున్న మండల అధికారులు
### -ఇంగ్లీష్ మీడియం పాఠశాల అంటూ ఫీజు దోపిడిలు

*బయ్యారం, ప్రభాతవార్త*

మండలంలో ప్రతి విద్యాసంవత్సరంలో ప్రైవేట్ పాఠశాల యజమానులు విద్యాశాఖ అధికారుల, ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రభుత్వం అనుమతి లేకుండా ఏజెన్సీ గ్రామాల్లో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ వారి పాఠశాల గోడపత్రికలు, పాంప్లెట్‌లలో అబద్దపు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. మండలంలో విద్యాశాఖ ఐదు ప్రైవేట్ పాఠశాలలకు అనుమతి తీసుకున్నట్లు సమాచారం. వాటిలో గంధంపల్లిలో అక్షర విద్యాలయం, శ్రీగాయత్రి టెక్నోస్కూల్(మాస్టర్‌మైండ్), విశ్వజ్యోతి సొసైటి ఎడ్యుకేషన్(న్యూ ఆక్స్‌ఫర్డ్), నిర్మల్ గ్రామ్ ఇంగ్లీష్ మీడియం, శ్రీరామ ఇంగ్లీష్ మీడియం(బ్రిలియంట్ స్కూల్)లు ఉన్నాయి.

**-పాఠశాల అనుమతి ఒక పేరు నడిచేది మరోక పేరు:**

మండల విద్యాశాఖ అధికారులతో ప్రైవేట్ పాఠశాలల యజమానులు తమకున్న పలుకుబడితో పాటశాల ఒక పేరుమీద అనుమతి పొంది వారికి నచ్చిన పేర్లతో గత కొంతకాలంగా గుట్టుచప్పుడు కాకుండా మండల విద్యాశాఖ అధికారుల ప్రోద్బలంతో నడిపి స్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వాటిలో బ్రిలి యంట్, న్యూఆక్స్ ఫర్డ్, మాస్టర్‌మైండ్ ఇంగ్లీష్‌మీడియం అంటూ తమ కార్య కలాపాలను కొనసా గిస్తున్నట్లు సమాచారం.




**-నిబందనలకు తూట్లు, ఇష్టారాజ్యంగా అనుమతులు:**

ప్రైవేట్ పాఠశాలలకు అనుమతి కావాలంటే విద్యార్థులకు పక్కా భవన సముదాయం, క్రీడా ప్రాంగాణం, పాఠశాల వాహనాలకు ఫిజికల్ ఫిట్‌నెస్, ఫైర్ అనుమతి ఇవేవి లేకుండానే నిబందనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలలకు యద్దేచ్ఛగా అధికారులు అమ్యమ్యాలకు అలవాటుపడి అనుమతులు ఇచ్చినట్లు స్థానికుల్లో విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# నిబంధనలకు అనుగుణంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలి

### -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా స్టేట్ ఎనిమల్ వెల్ఫేర్ బోర్డ్, సొసైటీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ క్రుయాల్టీ టు అనిమల్స్ నిబంధనలకు అనుగుణంగా ఎలాంటి జంతు బలులు జరగకుండా ఉండేందుకు డీసీపీ సీతారాం, ఏసీపీ అంకిత్‌కుమార్ శంఖ్వార్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా వెటర్నరీ డిపార్ట్మెంట్ అధికారులు, ముస్లిం పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విధి విధానాలపై సూచనలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ -48ప్రకారం పశుజాతుల రక్షణ, వాటిని అభివృద్ధి చేయుట, జంతువులను వధించుట నిషేధమని అన్నారు. ఈ ఆర్టికల్ ప్రకారంగా ఆవులు, దూడలు, పాలిచ్చే పశువులు, పనిచేసే పశువులను వధించడం నిషేధించబడిందని పేర్కొన్నారు. దీని ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 1977సంవత్సరంలో జంతు వధ నిషేధ చట్టాన్ని తీసుకవచ్చిందని తెఇపారు. ఈ చట్టం 19-12-76 నుంచి అమల్లోకి వచ్చిందని వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత జీవో ఎంఎస్ నెంబర్ 45 లా (ఎఫ్) డిపార్ట్మెంట్ 1-6-2016న దీనిని తెలంగాణ ప్రభుత్వం స్వీకరించి అమల్లోకి తీసుకవచ్చిందని తెలిపారు.

-చట్టం ముఖ్య ఉద్దేశం..:

- **ఆవులను, ఆవుదూడలను (ఆడగాని, మగగాని) అదేవిధంగా బర్రెలను**






**(ఆడా, మగ అయినా) వాటి దూడలను వధించడం నిషేధించబడినది.**

- 14సంవత్సరముల పైబడిన పశువులు పాలకు గానీ, పనికి గానీ అలాగే సంతాన ఉత్పత్తికి కానీ ఉపయోగపడని పశువులను సంబంధిత అధికారుల అనుమతి తీసుకొని వధించుకోవచ్చు. అవి ఎద్దులు, గేదెలు, దున్నపోతులు మాత్రమే. వీటికి సంబంధిత అధికారుల నుంచి ఫిట్ పర్ స్లాటర్ సర్టిఫికెట్ పొందిన తరువాత మాత్రమే అనుమతించబడును. వీటిని ప్రత్యేకమైన ప్రదేశంలో స్థానిక అధికారులు నిర్ణయించిన ప్రదేశంలో పూర్తి చేయాలి.
- **చట్టవ్యతిరేక స్లాటర్ చేయడం, వారికి సహాయం చేయడం, చట్టవ్యతిరేక స్లాటర్ ఎంకరేజ్ చేయడం, చేయడానికి ప్రయత్నించడం, ఉద్దేశపూర్వకంగా చంపడం ఇవన్నీ శిక్షార్హమైన పనులు.**
- వీటిచి చట్టంలోని సెక్షన్ 10 ప్రకారం నోటీసు చేయకుండానే అరెస్టుచేయడం జరుగుతుంది. ఫెనాల్టీగా రూ.వెయ్యి జరిమానా, అంతేగాకుండా మూడునెలల కారాగార శిక్ష విధించబడుతుంది. కొన్ని సందర్భాల్లో రెండూను విధించవచ్చు. దీనికి సంబంధించి పోలీస్, రోడ్‌ట్రాన్స్పర్ట్, మార్కెటింగ్, వెటర్నరీ, అర్బన్ అండ్ రూరల్, సంబంధిత ఇతర శాఖల అధికారులందరూ తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాని ఆదేశించారు. సమావేశంలో కన్వీనర్ డాక్టర్ ఎస్ఎల్.మనోహర్, డీవీహెచ్ఓ డాక్టర్ వై.నర్సయ్య, జిల్లాలోని పశువైద్యులు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలను అరికట్టాలి

*భూపాలపల్లి, ప్రభాతవార్త*

నకిలీ విత్తనాలు, పురుగుమందుల విక్రయాలను అరికట్టాలని తెలంగాణ రైతు సంఘం జిల్యా అద్యక్షులు రాదారపు మల్లయ్య డిమాండ్ చేశారు. భూపాలపల్లి పట్టణంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ స్టార్ట్ అయినందున నకిలీ విత్తనాలు, పురుగుమందులు అమ్మ టానికి దళారులు ముందుకు వస్తున్నారని అన్నారు. అనేక మంది రైతులకు మాయమాటలు చెప్పి లక్షలాది రూపాయలను పెట్టుబడి పెట్టిన వారికి ఆరుగాలం కష్టపడి పనిచేస్తే ఎట్టకేలకు నష్టం మిగిలుతుందని, ఈ క్రమంలో మానసిక ఆందోళనకు గురై ఆత్మహత్యలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా వానాకాలం వచ్చినందున బ్యాంకుల ద్వారా రుణాలను అందజేయాలని రాదారపు మల్లయ్య కోరారు.

# ప్రాణాలు పోయినా పట్టించుకోరా...

### -మల్లారం ఆరవాగు బ్రిడ్జి మీద భారీ గుంతలు
### -దానికి తోడు లీక్ అవుతున్న మిషన్ భగీరథ పైపులైన్

*మల్హర్‌రావు, ప్రభాతవార్త*





మండలంలోని మల్లారం గ్రామపంచాయితీ పరిధిలో కొయ్యూరు ప్రధాన రహదారిపై గల ఆరే వాగు వంతెన పూర్తిగా శిథిలావస్థకు చేరుకొని ఇప్పుడా అప్పుడా అన్న చందంగా మారింది. తాడిచర్ల ఉపరితల బొగ్గు గనుల నుండి భారీ వాహనాలలో బొగ్గు తరలింపు మరియు మల్లారం ఇసుక క్వారీ నుండి ఇసుక రవాణాతో బ్రిడ్జి పైన ఉన్న లేయర్ పూర్తిగా చెడిపోయి భారీ గుంతలు ఏర్పడడం జరిగింది. దీనికి తోడు బ్రిడ్జి పై నుండి వెళ్తున్న మిషన్ భగీరథ పైపులైన్ లీక్ అవడంతో బ్రిడ్జి పై నీరు నిలిచి వచ్చిపోయే ప్రయాణికులకు నరకం చూపిస్తున్నాయి. నీరు నిలువ ఉండడండో గంత లోతు తెలియకక ద్విచక్ర వాహనదారులు పడిపోతున్న సంఘటనలు ఇటీవల చోటు చేసుకుంటున్నాయి. ఇంత జరుగుతున్న ఆర్ అండ్ బి అధికారులు గానీ, మిషన్ భగీరథ అధికారులు గాని పట్టించుకున్న పాపాన పోవడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్ ని అరికట్టి, ఆరేవాగు వంతేన పై మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# వయోజనులందరికి ఉచితంగా బిసిజి వ్యాక్సిన్

### -జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి

*మహబూబాబాద్, ప్రభాతవార్త*

జిల్లాలో 18సంవత్సరాల పైబడిన వయోజనులందరికి ప్రభుత్వం ఉచితంగా బిసిజి వ్యాక్సిన్ ఇస్తున్నట్లు జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి అన్నారు. మంగళవారం స్థానిక ఐఎంఏ హాల్లో రెండవ రోజు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ టీకాపై వైద్యశాఖ సిబ్బంది ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా ఎవరైనా అనారోగ్యంగా ఉన్నా, టిబి పెషంట్స్ అయినా, గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు, పోషకాహార లోపం ఉన్న వారికి, 18సంవత్సరాల లోపు వారికి, గత మూడు నెలల్లో రక్తమార్పిడి చేసుకున్న వ్యక్తులకు, హెచ్ఐవి సోకిన వ్యక్తులకు గాని ఈ వ్యాక్సిన్ ఇవ్వకూడదని సూచించారు. ఈ శిక్షణ పూర్తి అయిన తర్వాత ప్రాథమిక ఆరోగ్యకేంద్రం స్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. వ్యాక్సిన్ కేంద్రాలను ప్రభుత్వ ఆరోగ్యకేంద్రాలు, ఆయుష్మాన్ కేంద్రాల్లో ఏర్పాటు చేస్తున్నామని ఎవరు కూడా అపోహ పడొద్దని సూచించారు. ఎవరేవరికి ఇవ్వాలో గుర్తించిన తర్వాతే వారికి వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డియంహెచ్‌వో అంబరీష, డాక్టర్ మురళీధర్, డాక్టర్ విజయ్ కుమార్, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ కృష్ణార్జునరావు, కేవి రాజు, శ్రీనివాస్, రామకృష్ణ, డిడియం సామిత్, డేమిలోజిస్ట్ రవి, నీలిమశ్వేత, అశోక్, శ్రీనివాస్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ఏబివిపి నాయకులు యలమల గోపిచంద్

*దేవరకొండ, జూన్ 11, ప్రభాతవార్త:*

విచ్చలవిడిగా అధిక ఫీజులను వసూలు చేస్తూ ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలేస్తూ ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశపెట్టిన విద్య హక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని ఏబివిపి నాయకులు యలమల గోపిచంద్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఒక ప్రకటన ద్వారా ఆయన పేర్కొన్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలలో 20శాతం పేద విద్యార్థులకు విద్యను అందించాల్సి ఉండగా వాటి విధానాలు విద్యను అంగడి వస్తువుగా మార్చి పిల్లల చదువులను పెట్టుబడి సరుకుల్లా భావిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రైవేట్ విద్యా సంస్థలు నడుచుకోవడం లేదన్నారు. నిబంధనల ప్రకారం ప్రతి ప్రైవేట్ పాఠశాలలో తల్లిదండ్రులచే కమిటీలు ఏర్పాటు చేయాలని శిక్షణ పొందిన ఉపాధ్యాయులనే నియామకం చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి విషయాలను తమ పాఠశాలల నోటీసు బోర్డుల పైన ప్రదర్శించాలని తెలిపారు. దీనిని ఏ ప్రైవేట్ పాఠశాలలు కూడా పట్టించుకోక విద్యా హక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని ప్రభుత్వాలు కూడా నిర్లక్ష్యం వహిస్తున్నాయని విమర్శించారు. ప్రైవేట్ పాఠశాలలో అందరికీ త్రాగునీటి వసతి కల్పించాలి,



అదే కల్పిస్తే విద్యార్థులు బ్యాగులు మోసే లక్షలాది మంది బాలబాలికల భుజాలకు వాటర్ బాటిల్స్ ఎందుకు ఉంటా యని ప్రశ్నించారు. చాలా స్కూళ్ళకు ఆట స్థలం లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. దీంతో శారీరక ఫిట్నెస్ కోల్పో యి మానసిక ఉల్లాసానికి దూరం అవుతున్నారని తెలిపారు. ఇప్పటి కైనా దేవరకొండ నియోజక వర్గంలో ప్రైవేట్ పాఠశాలలు చేస్తున్న దోపిడిని ప్రభుత్వం అరికట్టాలన్నారు. వివిధ మండలాలలో ఉన్న ఎంఈవోలు చూసి చూడనట్లు వ్యవహరించడం సరైనది కాదన్నారు. జిల్లా యంత్రాంగం అయితే అసలు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తక్షణమే ప్రైవేట్ పాఠశాలలపై ఒక ప్రత్యేక టీమును ఏర్పాటు చేసి నియమ నిబంధనలను పాటించని ప్రైవేట్ స్కూళ్ల పర్మిషన్లు వెంటనే రద్దు చేయాలని ఈ సందర్భంగా గోపిచంద్ కోరారు.

# మానవత్వం చాటిన అరేళ్ళ

*మునుగోడు ప్రభాతవార్త:*



మునుగోడు మండల కేంద్రానికి చెందిన వట్టికోటి అంజమ్మ అనారోగ్యంతో మంగళవారం మరణించింది. విషయం తెలిసిన మునుగోడు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదు ముదిరాజ్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసే సేవలను ఆదర్శంగా తీసుకొని బాధలో ఉన్న కుటుంబాలకు తోచినంత సహాయం చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, మాజీ వార్డు మెంబర్ చిలువేరు సుదర్శన్, ఎరసాని యాదయ్య, రేవెల్లి సైదులు, వట్టికోటి శివ, వట్టికోటి శ్రీను, వట్టికోటి శంకరయ్య, వట్టికోటి పెద్ద వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయాన్ని దర్శించుకున్న శ్రీ సిద్ధ కుంజికాపీఠం సిద్ధాంతి

-శివలింగం, శ్రీ వాసవి అమ్మవారు, నవగ్రహాలు, జోడు నాగుల ప్రతిష్ఠ స్థలాల పరిశీలన

**రాజాపేట ప్రభాతవార్త:** దేవత మూర్తుల నిలయమైన, మహిమాన్విత అతి పురాతన రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంను మేడిపల్లి శ్రీ సిద్ధ కుంజికా పీఠం గౌరీభట్ల రామకృష్ణ శర్మ సిద్ధాంతి, వైదిక స్మార్త పండితులు నందిభట్ల చైతన్య శర్ములు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆలయ విశిష్టతను వివరించారు. భక్తులకు అభిభాషణ చేశారు. ట్రస్ట్ సభ్యులు, అభివృద్ధి సేవా కమిటీ సభ్యుల విన్నపం మేరకు ఆలయంలో శివలింగం, శ్రీ వాసవి అమ్మవారు, నవగ్రహాలు, జోడు నాగుల విగ్రహాల ప్రతిష్ఠ స్థలాలను పరిశీలించారు. విగ్రహాల ఏర్పాటు స్థలాలను గౌరీభట్ల రామకృష్ణ శర్మ సిద్ధాంతి తెలియజేశారు. చేపట్టాల్సిన కార్యక్రమాలు ఆయన వివరించారు. ఆలయ నిర్మాణం, పూజా విధానం, నిర్వహణ ఎంతో చక్కగా



ఉన్నాయని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. నెలలో 15 రోజులపాటు ప్రత్యేక పూజలు, విశేష కార్యక్రమాలను ఆలయంలో జరపడం, అన్నదానాలు చేపట్టడం వల్ల ఆలయానికి స్థలానికి మరింత మహిమ, బలం చేకూరిందని ఆయన అన్నారు. అనంతరం పలువురు సభ్యులు, భక్తులు వారికి సత్కరించి ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో మార్త జగదీశ్వర్, నాల్ల శేఖర్, నంగునూరు రాజు, ఉప్పల రమేష్, బిర్రు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్ పరామర్శ

*రాజాపేట ప్రభాతవార్త:*



సీనియర్ జర్నలిస్టు, బీఆర్ఎస్ 9 న్యూస్ ఛానల్, భారత జయహో ప్రతినిధి తిప్పారం కనకయ్య తల్లి మృతి చెందగా మంగళవారం సొంత గ్రామమైన సిద్దిపేట జిల్లా కొమరవెల్లి మండలంలోని రామసాగరం గ్రామానికి రాజాపేట ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్ వెళ్లి పరా ఌర్శించారు. ఎంపీపీ వెంట బీఆర్ఎస్ నాయకులు గోపగాని శ్రీనాథ్ గౌడ్ ఉన్నారు.

# ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేసిన మదర్ డైరీ

-238 మంది ఉద్యోగులకు ఉద్యోగ భద్రత

-181 మంది ఉద్యోగులకు పదోన్నతులు

-మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి

*భువనగిరి ప్రభాతవార్త:*



దశాబ్దాల తరబడి నుండి మదర్ డైరీలో అసైన్మెంట్ పద్ధతిపై విధులు నిర్వహిస్తున్న 238 మంది ఉద్యోగులను రెగ్యులర్ ఉద్యోగాలుగా గుర్తిస్తూ మదర్ డైరీ పాలకవర్గ సభ్యులు పచ్చ జెండా ఊపారు. మదర్ డైరీ చరిత్రలోనే ఇదొక సువర్ణ అధ్యాయమని, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల మదర్ డైరీ కార్మికులు సంబరాలు జరుపుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా డైరీ నిర్వహణలో అసైన్మెంట్ పద్ధతిపై విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను పర్మినెంట్ చేయడంతో పాటు 181 మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పించడంతో నిర్వహణ సంస్థకు ఆర్థిక భారమైన కార్మికులకు సంక్షేమానికి పెద్ద పీట వేయాలనే బృహత్కర లక్ష్యముతో దశాబ్దాల తరబడి నుండి అనేకమంది కార్మికులు గౌరవవేతనంతో విధులు నిర్వహిస్తూ సంస్థ మనుగడకు ఒకవైపు తోడ్పడుతూనే మరోవైపు కుటుంబ భారాన్ని నెట్టుకొస్తున్న కార్మికుల సంక్షేమ దృష్టిలో పెట్టుకొని మదర్ డైరీ చరిత్రలోనే ఒకేసారి 238 మంది అసైన్మెంట్ కార్మికులను రెగ్యులర్ చేయడంతో పాటు మరో 181 మంది ఉద్యోగులకు పదోన్నతి కల్పిస్తూ పాలకవర్గం నిర్ణయం తీసుకోవడం జరిగిందని మదర్ డైరీ చైర్మన్ లింగాల శేఖర్ రెడ్డి తెలిపారు. ఎంతో పారదర్శకంగా సంస్థ మనుగడకు తోడ్పడ్డ కార్మికులను రెగ్యులర్ ఉద్యోగులు గుర్తించడంతో పాటు ప్రస్తుతం రెగ్యులర్ ఉద్యోగులుగా ఉన్న 181 మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పించడం జరిగిందని, కొంతమంది పనిగట్టుకుని పాలకవర్గ సభ్యులపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, అవన్నీ నిరాధారమైనవని చైర్మన్తో పాటు పాలకవర్గ సభ్యులు ఖండించారు. తమ దశాబ్దాల సమస్యను పరిష్కరించాలని చొరవ చూపిన చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డితో పాటు పాలకవర్గ సభ్యులకు రుణపడి ఉంటామని, మదర్ డైరీ కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు శ్రీంతలపురి వెంకట్రాంరెడ్డి, గొల్లపల్లి రాంరెడ్డి, మండడి ప్రభాకర్ రెడ్డి, కస్తూరి ఆండు, కోట్ల జలేందర్ రెడ్డి, వల్లా సురేందర్ రెడ్డి, గూడూరు శ్రీధర్ రెడ్డి, పిరంగి వెంకట్ రాంరెడ్డి, రచ్చ లక్ష్మీనరసింహారెడ్డి, కందాల అలివేలు రంగారెడ్డి, కర్నాటి జయశ్రీ, ఉప్పల్ రెడ్డి, డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ బి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బొందుగులలో బడిబాట కార్యక్రమం

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలం బొందుగుల గ్రామంలో మంగళవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఈ నెల 15న పీహెచ్‌డి ప్రవేశ పరీక్ష

*నార్కట్‌పల్లి, జూన్ 11 ప్రభాతవార్త*

మహాత్మాగాంధి విశ్వవిద్యాలయంలో వివిధ విభాగాలలో పీహెచ్‌డీ పట్టా కొరకు నిర్వహించే ప్రవేశ పరీక్షను జూన్ 15న నిర్వహించనున్నట్లు డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి తెలిపారు.ఫిబ్రవరిలో ఇచ్చిన నోటిఫికేషన్‌ను అనుసరించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లను విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ నుండి పొందవచ్చునని, విశ్వ విద్యాలయం ఆర్ట్స్ కళాశాల కేంద్రంలో పరీక్ష నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## మండలానికి చెందిన బాలికలు దరఖాస్తు చేసుకోవాలి

**పెద్దవూర, జూన్ 11 ప్రభాతవార్త:** 2024-25 విద్యా సంవత్సరానికి గిరిజన బాలికల మిని గురుకులం పెద్దవూర నందు 1వ తరగతిలో 30సీట్లు, 2వ తరగతిలో 5సీట్లు, 3వ తరగతిలో 2సీట్లు, 4వ తరగతిలో 3సీట్ల చొప్పున ఖాళీలు కలవు. ఇట్టి ఖాళీల యందు అర్హులైన పెద్దవూర మండలానికి చెందిన బాలిక అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మిని గురుకులం ప్రిన్సిపాల్ లైజన్ తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు పోటోలు 2, కులం, ఆదాయం ధృవీకరణ పత్రాలతో ఈనెల 18వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు

*నార్కట్‌పల్లి, జూన్ 11 ప్రభాతవార్త*



మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలో కొలువైఉన్న శ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో మంగళ వారంను పురస్కరించుకుని ఆర్యవైశ్య మహా సభ మండల అధ్యక్షులు పాలువాయి సరోజిని భాస్కర్ రావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాదాల వితరణ చేపట్టారు. అందరూ సుఖ సంతోషాలతో సుఖంగా సుభిక్షంగా ఉండాలని చల్లని తల్లిని కోరినట్లు వారు తెలిపారు.అమ్మవారు మంచిని పాటించేవారికి చల్లగా చూస్తుందని, కావున ప్రతి ఒక్కరూ మంచి మార్గంలో నడిచి ఆమె కరుణకు పాత్రులు అయ్యే శక్తిని కల్పించాలని కోరినట్లు ఆయన అన్నారు.

# గంజాయి, గుట్కాల రవాణపై కఠిన చర్యలు

### గంజాయి, గుట్కాల రవాణపై కఠిన చర్యలు

### -మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు

*మిర్యాలగూడ, జూన్ 11 ప్రభాతవార్త*

అక్రమంగా గంజాయి, గుట్కాలు రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు అన్నారు. స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గుట్కా, గంజాయి సరఫరా, వ్యాపారం చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మత్తుపదార్థాలు సేవించడంపై విద్యార్థుల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.పట్టణ, పరిసర ప్రాంతాల్లో ఉన్న దుకాణదారులు, హోటళ్ల నిర్వాహకులు రాత్రి 11గంటలకు మూసివేయాలన్నారు. వీధి వ్యాపారులు డ్రైనేజి దాటి రోడ్డు మీదకురావద్దని, రోడ్లపై శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, వేధింపులకు గురి చేసినట్లయితే చట్టరిత్యా చర్యలతో పాటు రౌడిషీటర్ కేసులు నమోదు



చేస్తామని హెచ్చరించారు.ప్రధాన రహదారుల్లో వాహనాలను పార్కింగ్ చేసినట్లయిటే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు సుధాకర్, నాగార్జున, వీరబాబు, ఎస్ఐలు శ్రీనునాయక్, శేఖర్, నరేష్‌కుమార్, రవికుమార్, విజయ్‌కుమార్,శోభన్‌బాబు, ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్‌బాబుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు భక్తి భావాలను పెంపొందించుకోవాలి

### తక్కెళ్లపాడ్‌లోలో ఎమ్మెల్యే బిఎల్‌అర్‌కు ఘన స్వాగతం

*మిర్యాలగూడ, జూన్ 11 ప్రభాతవార్త*

దైనందిన జీవితంలో అధ్యాత్మిక చింతన ఎంతో అవసరమని, ప్రజలు భక్తి భావాలను పెంపొందించుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మం డలం తక్కెళ్లపాడ్ గ్రామంలో మండల కాంగ్రెస్ నాయకులు గుండు నరేందర్ అధ్వర్యంలో నిర్వహించిన శ్రీ లింగమంతులసౌడమ్మతల్లి జాతరకు ఎమ్మెల్యే బిఎల్‌అర్ ముఖ్యఅతిథిగా హాజరు కాగా గ్రామస్తులు కోలాటలు, డప్పువాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పండుగలు సాంప్రదాయాలకు ప్రతీక అన్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో



చౌగాని చిన్న వెంకన్న, గుండు శ్రీను, దొంతగాని బిక్షం, చౌగాని సత్యం తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యుత్ సరఫరాకు సహకరించండి, ఎఈ వెంకటేశ్వర్లు

*మిర్యాలగూడ, జూన్ 11 ప్రభాతవార్త*

మిర్యాలగూడ రెండవ పట్టణ పరిధిలో వివిధ పంపిణీ ప్రాంతాల నుండి సరఫరా అయ్యే విద్యుత్ పంపిణీలో చేసిన మార్పులకు అనుగుణంగాసిబ్బందికి సహకరించాలని రెండవ ఏఈ వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం అయన ఈ మేరకు పంపిణి ప్రాంతం, సిబ్బంది వివరాలు వెల్లడించారు.రెండవ పట్టణ పరిధిలోని హనుమాన్‌పేట పంపిణి సైకిల్-ఎ ప్రాంతం పరి ధిలోని(హనుమాన్‌పేట,సుందర్‌నగర్) జె.శ్యాసుందర్ ఎల్‌ఎ సెల్: 7981464941,హనుమాన్‌పేట ఎ-సైకిల ) పి.చిరంజీవి ఎఎల్‌ఎం సెల్: 9666359741, ప్రకాష్‌నగర్ పంపిణీ ప్రాంతం బిసైకిల్ పరిధిలోని(ప్రకాష్‌నగర్ వడ్డెరగూడెం) ఎ.దీప్లా, లైన్‌మెన్ సెల్: 9908994727, ప్రకాష్‌నగర్ బి.పంపిణి ప్రాంతం(దుబ్బతండా, గాయత్రినగర్) సిహెచ్ శ్రీనివాసచారి జెఎల్‌ఎంసెల్: 984910596, రెడ్డికాలనీ-సి పంపిణి ప్రాంతం (రెడ్డికాలనీ, అశోక్‌నగర్) ఎస్‌ఎ గౌస్‌మియా లైన్‌మెన్ సెల్: 6300763343), రెడ్డికాలనీ సి(వాసవికా లనీ,రాఘవే ంద్రకాలనీ) అర్.సుదర్శన్, జెల్‌ఎం 9182514216, సంతోష్‌నగర్ డి పంపిణీ ప్రాంతం(సంతోష్‌నగర్, అశోక్‌నగర్) బి.బాలరాజు ఎల్‌ఎం సెల్: 9052084118, సంతోస్‌నగర్ డి.పంపిణీ ప్రాంతం (కృష్ణకాలనీ) వి.శ్రీకాంత్ జెల్‌ఎం సెల్: 7396688885, శాంతినగర్ ఈ పంపిణీ ప్రాంతం (శాంతినగర్) ఎన్.శ్రీహరి లైన్‌మెన్ సెల్: 9849883511. శాంతినగర్ ఈ పంపిణీ ప్రాంతం( శరణ్యనగర్) వి.వెంకట్‌రెడ్డి ఎఎల్‌ఎం సెల్: 9949849948. వినోభానగర్‌ఎఫ్ పంపిణీ ప్రాంతం (వినోభనగర్, రెడ్డికాలనీ) పి.మురళీమోహన్ లైన్‌మెన్ సెల్: 9948743592, వినోభానగర్ ఎఫ్ పంపిణి ప్రాంతం( ముత్తిరెడ్డికుంట, నాగా ర్జుననగ ర్)అర్.సైదా ఎఎల్‌ఎం సెల్: 9866443081, ఎన్‌ఎస్‌పి క్యాంప్ జి.పంపిణి ప్రాంతం( టాకారోడ్డు, శాంతినగర్ అశోక్‌నగర్) ఎల్.సీతారాములు లైన్‌మెన్‌సెల్: 9441463878ను సంప్రదించి విద్యుత్ సరఫరా పంపిణీ సమయంలో సమస్యలుంటే పై వారిని సంప్రదించి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు.వినియోగదారుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వారి పరిధిలో పరిష్కారం కానీ సమస్యలుంటే తమ దృష్టికి తీసుకరావాలన్నారు.

## సైబర్ మోసాల పట్ల జాగ్రత్త వహించాలి

### - సిఐ చరమందరాజు

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 11 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ సర్కిల్ పరిధిలో ప్రజలు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండి జాగ్రత్త పడాలని సిఐ చరమందరాజు అన్నారు. మంగళవారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్లు, ఇతర ఫోన్లకు వచ్చే మోసపూరిత కాల్ ్స, లింక్‌లను, మెసేజ్‌లకు సమాధానం ఇవ్వవద్దని తెలిపారు. సైబర్ మోసంచేసే కేటుగాళ్లు గ్రామీణ ప్రాంత ప్రజలను, ఉద్యోగులను, వ్యాపారులను లక్ష్యంగా చేసుకొని బ్యాంక్, పోలీస్, ప్రభుత్వ అధికారులమంటూ మోసం చేస్తూ ఫోన్‌కు వచ్చిన ఓటిపి చెప్పాలని కోరతారని అలాంటివి అసలే నమ్మవద్దన్నారు. బ్యాంక్ అధికారులమని చెపితే బ్యాంకుకు వస్తామని సమాధానమిచ్చి ఫోన్ కట్ చేయాలని తెలిపారు. ఇటీవల హుజూర్‌నగర్‌లో ఏఎస్ఐ, కానిస్టేబుల్, బా ్యంక్ మేనేజర్ల పేరుతో ఆన్‌లైన్‌లో డబ్బులు మోసపూరిత మాటలతో ట్రాన్ ్సఫర్ చేయించుకున్నారని తెలిపారు. అంతేగాకుండా మనం ఆర్డర్ ఇవ్వకుండా మీకు పార్సిల్, లేదా గిఫ్ట్ వచ్చిందని చెప్పే మాటలు, పంపే లింక్‌లు, క్యూఆర్ కోడ్‌లు నమ్మవద్దన్నారు. వారు చెప్పిన మాటలు విన్నా, ఫోన్‌లో వచ్చిన లింక్‌లు, క్యూఆర్ కోడ్‌లు ఓపెన్ చేసినా పోన్‌లో ఉన్న బ్యాంక్ ఖాతాల వివరాలను హ్యాక్ చేసి ఆన్‌లైన్‌లో మొత్తం డబ్బులను దోచుకుంటారని అలాగే ఏటిఎం, క్రెడిట్ కార్డ్ బ్లాక్ అయిందని వచ్చే కాల్స్ నమ్మవద్దని హెచ్చరిస్తూ అలాంటి ఏదైనా సమస్యవస్తే సంబందిత బా ్యంక్‌కు వెళ్లి నిర్ధారణ చే సుకోవాలన్నారు. హుజూర్‌నగర్ సర్కిల్‌లో ఇప్పటి వరకు ఇలాంటి 51 కేసులు నమోదయ్యాయని, ఇందులో బాధితులు రూ.96 లక్షలు కోల్పోవడం జరిగిం దన్నారు. ఆన్‌లైన్ మోసాలు జరి గితే



వెంటనే సైబర్ క్రైమ్ 1930 నెంబర్‌కు కాల్ చేసి సహకారం పొందాలని లేదా సమీప పోలీస్‌స్టేషన్‌ను వెంటనే సంప్రదించాలని ఇలా వెంటనే స్పందించి తెలిపితే పోయిన డబ్బులు తిరిగి పొందే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ విషయంలో ప్రజలను చైతన్యపరచాలని ఆయన కోరారు.

**మిర్యాలగూడ వార్త**

## నాణ్యమైన విత్తనాలు,ఎరువులు విక్రయించాలి

### -సహాయ సంచాలకులు పోరెడ్డి నాగమణి

*మిర్యాలగూడ, జూన్ 11 ప్రభాతవార్త*



విత్తన దుకాణాదారులు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు విక్రయించాలని మిర్యాలగూడ వ్యవసాయ సహాయ సంచాలకులు పోరెడ్డి నాగమణి అన్నారు.పట్టణంలోని విత్తన దుకాణాలను మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లో ఉన్న స్టాక్ రికార్డులు, విత్తన ప్యాకెట్ల లేబుళ్లను అమె పరిశీలించారు.అనంతరం అమె మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు చేసిన రైతుల వివరాలు పక్కాగా రికార్డు నమోదు చేయాలని వ్యాపారస్తులకు సూచించారు. విత్తన ధరలుస్టాక్ వివరాలు దుకాణం ఎదుట స్టాక్ బోర్డుపై ప్రదర్శించాలన్నారు. ఎవరైనా నాణ్యతలేని విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలుతీసుకుంటామని హెచ్చరించారు. లైసెన్స్ ఉన్న దుకాణాలలో మాత్రమే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలని, రసీదును తప్పని సరిగా తీసుకోవాలన్నారు.పంటకాలం పూర్తయ్యే వరకు రైతులు విత్తన ప్యాకెట్ల రశీదును భద్రపర్చుకోవాలని కోరారు. అమె వెంట మండల వ్యవసాయాధికారిణి గుర్రం సరితలున్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

*మిర్యాలగూడ, జూన్ 11 ప్రభాతవార్త*



కళ్యాణలక్ష్మి షాదిముబారక్ పథకాలకు అర్హులైన లబ్దిదారులకు మంజూరైన చెక్కులను మంగళవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తులలక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) చేతులమీదుగా పంపిణీ చేశారు. గత ప్రభుత్వ హయంలో చెక్కులు మంజూరైనప్పటికీ ఎన్నికల కోడ్ కారణంగా పంపిణినిలిపివేయగా తహశీల్దార్ హరిబాబు అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చేతులమీదుగా లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, అర్ఐలు ఠాగూర్ రామకృష్ణ, సత్యనారాయణ, కౌన్సిలర్లు రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద సైదులు, బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టుబడిన వాహనాల వేలం

### - రూ.3,7,390లు, ఆదాయం

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 11 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు కేసుల్లో సీజ్ చేయబడిన 14 వాహనాలను మంగళవారం ఎక్సైజ్ స్టేషన్‌లో జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్. లక్ష్మానాయక్ ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. వేలంలో భాగంగా ప్రభుత్వం వాహనాలకు రూ.82 వేలు ధర నిర్ణయించగా ఎక్కువ మొత్తంలో వేలంపాట ద్వారా రూ.3,7, 390లు ఆదాయం వచ్చినట్లు ఎక్సైజ్ సిఐ నాగార్జున్‌రెడ్డి తెలిపారు.

# నేటి నుంచి మోగనున్న బడిగంట





- వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునఃప్రారంభం
- ఇక పాఠశాలల్లో పండుగ వాతావరణం
- తొలిరోజే పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ
- మామిడి తోరణాలతో ముస్తాబైన పాఠశాలలు

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 11 - ప్రభాతవార్త:**

వేసవి సెలవుల అనంతరం బుధవారం నుంచి పాఠశాలల బడిగంట మోగనుంది. సుమారు నెలరోజులకుపైగా మూతపడిన పాఠశాలలు నేటితో తెరుచుకోనున్నాయి. తొలిరోజు పండుగ వాతావరణంలో పాఠశాలలు తెరుచుకోనున్నాయి. 2024–25 విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా విద్యార్థులం తా బడులకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు విద్యార్థులతో కళకళలాడనున్నాయి. ఆంగ్ల మాధ్యమంలో కూడా విద్యాబోధన జరుగుతుండటంతో విద్యార్థుల అడ్మిషన్ల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతోందని చెప్పవచ్చు. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు జిల్లాలో అన్ని పాఠశాల్లో పూర్తిగా ఈ ఏడాది నుంచి ఇంగ్లీష్ మీడియం విదానయబోధన చేయనున్నారు. దీంతో విద్యార్థుల్లో నూతనోత్సాహం కలిగించే విధంగా పాఠశాలలను తోరణాలు కట్టి పండుగ వాతావరణాన్ని ఏర్పాటు చేయనున్నారు. తొలిరోజు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేయనున్నారు. ఇప్పటికే పాఠశాలల్లోని తరగతి గదులను పంచాయతీ సిబ్బంది, పాఠశాల సిబ్బందితో శుభ్రం చేయించారు. పాఠశాల ఆవరణ అంతా శుభ్రం చేయించి విద్యార్థుల కోసం అందంగా ముస్తాబు చేశారు. మామిడి తోరణాలు కట్టి పండుగ వాతావరణంలో పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు సాదర స్వాగతం పలికేందుకు ఉపాధ్యాయులు సంసిద్ధమయ్యారు.

**- పండుగ వాతావరణంలో పాఠశాలలో తెరవాలి : డీఈవో వెంకటేశ్వరచారీ**



2024-25 విద్యాసంవత్సరం ప్రారంభం సందర్భంగా ఎంఈవో లు, హెచ్ఎంలకు కాంప్లెక్స్ హెచ్ ఎంలు, టీచ ర్లకు నూతన విద్యా సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. అన్ని పాఠశాలలను పండుగ వాతావరణంలో తెరవాలి. విద్యార్థుల్లో నూతనోత్సాహం కలిగించే విధంగా పాఠశాలలను తోరణాలు కట్టి పండుగ వాతావరణాన్ని ఏర్పాటు చేయాలి. విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించాలి. ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌లో భాగంగా ఈ నెల 19వ తేదీ వరకు బడిబాట ఉంటుంది.

## సింగరేణి కారుణ్య నియామకాలకు వయో పరిమితి సడలింపు

**కొత్తగూడెం సింగరేణి, జూన్11 - ప్రభాతవార్త:**

సింగరేణిలో కారుణ్య నియామకాలకు గరిష్ట వయోపరిమితిని పెంచు తున్నట్లు సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) ఎన్. బలరామ్ తెలిపారు. సంస్థలో పనిచేస్తూ మృతిచెందిన, వైద్యపరమైన కారణాలతో ఉద్యోగానికి అన్‌ఫిట్ అయిన కార్మికుల వారసులకు ఇచ్చే ఉద్యోగాలకు గరిష్ట వయోపరిమితి ఇప్పటి వరకు 35సంవత్సరాలు కాగా, ప్రస్తుతం దానిని 40యేళ్ల పెంచుతూ ఆదేశాలను జారీ చేసినట్లు తెలిపారు. గరిష్ట వయోపరిమితిలో సడలింపు లేకపోవడంతో అనేక మంది కారుణ్య నియామకాలను కోల్పోయారన్నారు. కోవిడ్ సమయంలో రెండేళ్లపాటు బోర్డు మెడికల్‌ను నిర్వహించకపోవడంతో వయోపరిమితిని దాటివారు అనేకులు తమకు అవకాశాన్ని కల్పించాలని అభ్యర్థిస్తున్నారని, సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ అంశంపై హైదరాబాద్‌లో బదిలీ వర్కర్లకు నియామక ఉత్తర్వులు ఇస్తున్న సమయంలో రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తగిన నిర్ణయం తీసుకోవాలని చేసిన సూచనపై బోర్డు డైరెక్టర్ల సమావేశంలో చర్చించి సానుకూల నిర్ణయాన్ని తీసుకున్నట్లు ప్రకటించారు. గరిష్ట వయోపరిమితి సడలింపు నిర్ణయం 2018, మార్చి9 నుంచి అమలు చేస్తున్నామన్నారు. ఈ నిర్ణయానికి 2018 నుంచి ఎదురుచూస్తున్న 300 మందికి తక్షణమే లబ్ది జరుగుతుందన్నారు. ఉద్యోగానికి బదులుగా ఏకమొత్తంగా సొమ్మును తీసుకున్నవారు, అర్హుడైన మరో వారసుడు ఉద్యోగాన్ని పొందిన సందర్భంలో ఈ నూతన సవరణ మేరకు ఉద్యోగాన్ని పొందే అవకాశం లేదన్నారు. పాతగరిష్ట వయోపరిమితి నిబంధన ప్రకారం ఉద్యోగం పొందిన వారు, సంస్థ నుంచి ఎటువంటి సెటిల్‌మెంట్ జరగని కేసులకు ఈ నూతన నిబంధనలు వర్తిస్తాయన్నారు. ఈ నిర్ణయంపై గుర్తింపు, ప్రాతినిధ్యసంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటించారు.


# గృహజ్యోతి అందక వినియోగదారుల పాట్లు

### కంప్యూటర్ సిబ్బంది నిర్లక్ష్యం

**దమ్మపేట రూరల్ ,జూన్ 11 ప్రభాతవార్త :**

ఉచిత ప్రభుత్వ పథకాలు ప్రభుత్వం అందజేస్తున్నప్పటికీ వాటిని కంప్యూటర్ ద్వారా అప్లోడ్ చేసే కంప్యూటర్ సిబ్బంది మాత్రం నిర్లక్ష్యం వహించడంతో వినియోగదారులు పడరాని పాట్లు పడుతున్నారు. అర్హత ఉన్నాగానీ ఉచిత పథకాలను పొందలేక నిరుత్సాహంతో అనేక ఇబ్బంధులు ఎదుర్కొంటున్నారు. దీనంతటికీ కారకులెవరంటే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బంది మాత్రమే అంటున్నారు బాదితులు. రోజూ కూలికి వెళితేగానీ పూట గడవని నిరుపేదలకు వందల రూపాయలలో విద్యుత్ బిల్లులు వస్తున్నాయి. అత్యంత ధనవంతులకు మాత్రం ఉచిత పథకాలు వర్తిస్తున్నాయి. ఈ తేడా ఎక్కడ ఉంది. క్షేత్రస్థాయిలో పనిచేయాల్సిన కంప్యూటర్ సిబ్బంది సక్రమంగా పనిచేయకపోవడంవల్లనే అంటూ భాదితులు ఆరోపిస్తున్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో ఏఏ పథకాలు పొందాలని కోరుతున్నారో వాటిని మాత్రమే కంప్యూటర్ లో అప్లోడ్ చేయమని లబ్దిదారుల పూర్తి వివరాలను తెలుపుతూ ప్రజా పాలన దరఖాస్తులను క్యాంపుల ద్వారా సేకరించారు. వాటి గురించి




ప్రజా పాలన దరఖాస్తు రశీదు

ఎన్నో చర్చలు, మాక్ ప్రాక్టీస్‌లు, శిక్షణా తరగతులు ఇలా అనేక విదాలుగా సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. వాటిని ఏమా త్రం లెక్కచేయకుండా అప్లోడ్ చేసే సమయంలో అత్యంత నిర్లక్ష్యంతో చేయడం మూలానా ప్రతిరోజూ మండల కార్యాలయాల చుట్టూ అమాయకులు ఇప్పటికీ తిరుగుతునే ఉన్నారు. దీనిని తక్కువగా అంచనా వేస్తే పాలకులు వప్పులో కాలేసినట్లే అంటున్నారు బాధితులు. ఎందుకంటే అర్హత ఉండి కూడా ఉచిత విద్యుత్ పొందకపోతే అది పూర్తిగా ప్రభుత్వ తప్పిదమే కదా, ప్రజా ప్రతినిధులు బాదితుల గోడు పట్టించుకోకపోతే మళ్లీ తిరోగమనం చవిచూడాల్సి వస్తుందంటున్నారు.ఒక సారి ఆధార్ నంబర్ తప్పు, మరొక సారి మీటర్ నంబర్ తప్పు, ఇంకోసారి ఆధార్‌తో ఫోన్ నంబర్ లింక్ కాలేదంటూ, ఆన్‌లైన్ పనిచేయడం లేదంటూ ఏదో ఒక షాకుతో బాదితులు మాత్రం రోజూ కార్యాలయాల చుట్టూ తిరుగుతునే ఉన్నారు. అంతేగాక ఇచ్చిన జిరాక్స్ కాగితాలు కనిపించడం లేదు, మరొక సెట్ తీసుకురావాలంటూ బాదితులపై మరికొంత అధిక భారం వేస్తూ తాత్కాలిక ఆనందాన్ని పొందుతున్నారని బాదితులు గొల్లుమంటున్నారు. ఈ విషయంపై స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించాలని బాదితులు కోరుతున్నారు.

# దశాబ్ది నిరీక్షణకు తెర

### సాకారం కానున్న పేదింటి గృహ స్వప్నం

**దమ్మపేట,ఏజెన్సీ,జూన్,11,ప్రభాతవార్త ;**



పేద,మధ్యతరగతి సొంతింటి స్వప్నం దశాబ్ది నిరీక్షణ తరువాత సాకారం కానుందా! దమ్మపేట మండల పరిధిలోని బడుగు, బలహీన,మధ్యతరగతి వర్గల ప్రజలు తమ సొంతింటి స్వప్నం కోసం దశాబ్ది కాలంగా ఎదురు చూస్తున్నారు.జూన్ 2,2014న తెలంగాణ రాష్ట్రం ఏర్పాడింది. ఆనాడు కొత్తగా ఏర్పాడిన టిఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కెసిఆర్ డబుల్ బెడ్రుం ఇళ్లకు శ్రీకారం చుట్టారు.దశాబ్ది కాలం పాటు పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రుం ఇళ్ల నిర్మాణం పేరుతో ప్రజలకు నిరాశ మిగిల్చింది.గ్రామానికి 25 ఇళ్ల చొప్పున నిర్మించి అవి ప్రజలకు అందుబాటులోకి తేవడానికి పదేళ్ల కాలం సరిపోయింది.దీనితో డబుల్ బెడ్ రూమ్ నిర్మాణంతో ఎక్కువ మందికి కుటుంబాలకు లబ్ది చేకూరలేదు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రభుత్వంలో దివంగతనేత వైయస్ రాజశేకర్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టారు.ఆనాడు అన్ని కులాలవారికి స్థలం లేనివారికి స్థలంతోను,స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టి ఎక్కువ మంది కుటుంబాలకు సొంతింటి స్వప్నం నెరవేర్చారు.2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు చేపడతామని ఎన్నికలలో హామినిచ్చింది.ఎన్నికల తరువాత కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతో ప్రజలు 6 గ్యారంటీల దరఖాస్తులో స్థలం కోసం కొంతమంది,స్థలం ఉండి ఇల్లు లేనివారు ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాడిన నాటి నుండి పార్లమెంట్,ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ మలులో ఉంది దీనితో ప్రభుత్వం ఎటువంటి పనులను చేపట్టలేదు.ఎన్నికలు ఫలితాల తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ళు నిర్మాణాలు చేపడతామని నియోజక వర్గనికి 3500 చొప్పున మంజూరు చేసి ప్రతి పేద,మధ్య తరగతి కుటుంబాలకు సొంతింటి స్వప్నం నెరవేరుస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ ప్రకటనతో దశాబ్దికాలంగా తమ సొంతింటి కల నెరవెరుతుందని ఆశతో ఎదురు చేస్తున్నారు.మండల పరిధిలోని గ్రామ ప్రజలు సొంతింటి స్వప్నం ఈ ప్రభుత్వంలో నెరవేరుతుందో లేదో వేచి చేడాల్సిందే.

# జిల్లాలో ఇద్దరు సీఐల బదిలీలు

**కొత్తగూడెం క్రైం, జూన్ 11 - ప్రభాతవార్త:**

మల్టీ జోన్ వన్ పరిధిలో పనిచేస్తున్న 13 మంది ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ ఐజీపీ ఏవీ రంగనాథ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపద్యంలో జిల్లాలో పనిచేస్తున్న ఇద్దరు సీఐలను బదిలీ చేయడం జరిగింది. ఇల్లెందు ఎస్‌హెచ్‌వోగా పనిచేస్తున్న టి.కరుణాకర్‌ను బదిలీచేస్తూ మల్టీజోన్1 ఐజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అదే విధంగా పాల్వంచ సీఐగా విధులు నిర్వహిస్తున్న వి.వినయ్‌కుమార్‌ను కూడా మల్టీ జోన్1 ఐజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. అయితే పాల్వంచ సీఐ స్థానంలో ఖమ్మం సీఎస్‌బీ 3గా పనిచేస్తున్న సతీష్‌ను నియమించారు.

# గరిడేపల్లిలో ఘనంగా గుండాలమ్మ వార్షికోత్సవం

గరిడేపల్లి, జూన్ 11 (ప్రభాతవార్త)

మండల కేంద్రమైన గరిడేపల్లిలోని గుండాలమిట్ట ప్రాంతంలో ఉన్న గుండాలమ్మ దేవాలయం ద్వితీయ వార్షికోత్సవాన్ని మంగళవారం భక్తిశ్రద్ధలతో గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. వేకువఝామునుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. వార్షికోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో దేవాలయానికి బోనాలెత్తుకొని ఊరేగింపుగా వచ్చి గుండాలమ్మకు సమర్పించారు. దీంతో పాటు స్థానిక శివాలయంలో ఘటాభిషేకం నిర్వహించారు. దీనిలో భాగంగా మహిళలు గుండాలమ్మ తల్లిని దర్శించుకుని ఇక్కడ నుంచి తీసుకువెళ్లిన జలంతో శివాలయంలో అభిషేకం నిర్వహించారు. మహిళలు పసుపుకుంకుమతో అలంకరించిన బిందెలతో నీటిని తీసుకెళ్లి స్వయంగా శివలింగానికి అభిషేకం



నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి జూన్ 11 (ప్రభాతవార్త)

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభా చార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జర్నలిస్టు కుటుంబానికి బియ్యం అందజేసిన రేగు సిద్దులు

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండలం సీనియర్ జర్నలిస్టు తిప్పారం కనకయ్య తల్లి మృతి చెందగా మంగళవారం రాజాపేట పట్టణానికి చెందిన బీఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు రేగు సిద్దులు బియ్యం అందజేసి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మోత్కుపల్లి ప్రవీణ్ కుమార్, జర్నలిస్టు హిమ్మత్ సింగ్ తదితరులు ఉన్నారు.

## జెల్ల పరమేష్‌కు జాతీయ బంగారు నంది అవార్డు ప్రధానం

రాజాపేట (ప్రభాతవార్త):

రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన సామాజికవేత్త పేదలకు నిరంతరం సేవలందిస్తున్న జెల్ల పరమేష్ గౌడ్‌కు జీపీఎస్ వల్లూరి ఫౌండేషన్ వారు జాతీయ బంగారు నంది అవార్డు, ప్రశంసా పత్రం అందజేసి అభినందించి సత్కరించారు. మంగళవారం వివరాలు చెబుతూ హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన సత్కార సమావేశంలో ఆ సంస్థ జాతీయ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ వి.ఆర్.శ్రీనివాసరాజు జెల్ల పరమేష్ గౌడ్‌కు అందజేశారు. అభినందిస్తూ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ సందర్భంగా రాజాపేట మండల జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పల రమేష్, అన్ని పార్టీల నాయకులు, పలువురు ఉద్యోగులు జెల్ల పరమేష్‌ను అభినందించారు.



## విద్యుత్ షాక్‌తో కార్మికుడు మృతి

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 11 (ప్రభాతవార్త)



విద్యుత్ షాక్‌తో ఛత్తీస్‌గడ్ రాష్ట్రానికి చెందిన ఒక కార్మికుడు మృతి చెందిన సంఘటన హుజూర్‌నగర్ పట్టణపరిధిలో మంగళవారం జరిగింది. హుజూర్‌నగర్ ఎస్ఐ ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం బస్తర్ జిల్లా కూకనార్ గ్రామానికి చెందిన రాంసింగ్ బాగేల్ అనే కార్మికుడు హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని ఎస్ఎస్పీ కెనాల్ ఆధునీకీకరణ పనుల్లో పని చేస్తున్నాడు. అందులో భాగంగా మంగళవారం ఉదయం 11.30 సమయంలో ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పనుల్లో భాగంగా అల్యూమినియం మెజర్‌మెంట్స్ కార్మికులతో కలిసి కొలతలు చూసుకొని బయటకు వచ్చే సమయంలో కొలతల మెజర్‌మెంట్స్ పరికరంతో కాలువపైభాగానికి వస్తున్న సమయంలో సమీపంలో ఉన్న 11 కెవి కరెంట్ లైన్‌కు తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై పడిపోయాడని కార్మికులు, సిబ్బంది తెలిపారన్నారు. ఈ విషయంలో అక్కడున్న కార్మికులు 108కు కాల్‌చేసి ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయాడన్నారు. కాంట్రాక్టర్ బత్తుల నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఎమ్మెల్యేను కలిసిన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):



భువనగిరిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక వసతులైన మంచినీరు, విద్యుత్, డ్రైనేజీ మరమ్మతులు చేసి లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్లల్లో గృహప్రవేశాలు చేసుకొని నివాసం ఉండడానికి వీలు కల్పించాలని మంగళవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని క్యాంప్ ఆఫీసులో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారులు చేగురి సుధాకర్, కాచం శ్రీదేవి, కొత్త సత్యం, ఒరిగే శంకర్, ఎల్.సుమలత, కాలేఎవర్ శివశంకర్, భామిని మంజుల, శ్రీదేవి, రేవతి, తాడియా బద్రి, రచ్చ సాయి భాస్కర, అజర్, రోహిణి, రవి, ఉప్పలంచి శశిరేఖ, చింతకింది ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు బేగంపేటలో పాడి ఆవు మృతి

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో సోమవారం సాయంత్రం పిడుగు పాటుకు పాడి ఆవు మృతి చెందింది. భారీ ఉరుములు మెరుపుల వర్షంతో పాటు పిడుగు పడడంతో మూల సాయిలు అనే రైతుకు చెందిన పాడి ఆవు వ్యవసాయ పొలంలో మృతి చెందింది. సుమారు రూ.60వేల విలువైన పాడి ఆవు మృతి చెందడంతో రైతుతోఆపటు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానిక నాయకులు కోరుతున్నారు.




## చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

### -రెండవ రోజు శిక్షణకు 90 మంది హాజరు

ప్రభాతవార్త, సూర్యాపేట :



భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినీయం, భారతీయ న్యాయ సంహిత నూతన చట్టాలు 2023పై ప్రతి ఒక్కరికి పోలీసులకు శిక్షణ ఇవ్వడంలో భాగంగా జిల్లా ఎస్పీ రాహూల్‌హెగ్డే రెండవ రోజు శిక్షణ శిబిరం నిర్వహించారు. సందర్భంగా సీనియర్ అడ్వకేట్, డిటెక్టివ్ ట్రైనింగ్ సెంటర్ అధ్యాపకులు డా.సాంబమూర్తి, చట్టాలపై అవగాహన కల్పించారు. చట్టాలపై పూర్తి అవగాహన, నైపుణ్యం ఉంటేనే వాటి అమలు సాధ్యమని, కోర్టుల్లో కూడా కేసులను గెలవచ్చని, నేరస్తులకు శిక్షలు అమలు చేయడం సాధ్యమవుతుందని ఎస్పీ రాహూల్‌హెగ్డే అన్నారు. సిబ్బంది అందరూ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులను సాధించాలి

మేళ్లచెరువు జూన్ 11 (ప్రభాతవార్త)

మండలంలోని వెల్లటూరు కాలనీ, రామాపురం గ్రామాలలో మంగళవారం జరిగిన రైతు సమావేశాల్లో మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాసగౌడ్ మాట్లాడుతూరైతులంతా వ్యవసాయ శాఖ సలహాలు, సూచనలు పాటిస్తూ తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులు సాధించాలన్నారు. నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసు కోవాలని, లైసెన్స్ పొందిన డీలర్ దుకాణంలోనే విత్తనాలు ఖరీదు చేసి బిల్లులు పొందాలని, జీలుగు, పిల్లి పెసర, వివిధ పచ్చిరొట్ట ఎరువులను, చెరువు మట్టిని గొర్రెల, మేకల పెంటల ఎరువులను భూములకు అందించినట్లయితే భూసారం పెరిగి ఎరువుల వాడకం, పురుగు మందుల వాడకం తగ్గుతుందని, పంట దిగుబడిలు పెరుగుతాయని వివరించారు. ప్రతి రైతు తమ తమ భూముల్లో నాలుగు వైపులా మట్టిని తీసి తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించి వ్యవసాయ శాఖ సిబ్బంది సలహాలు, సూచనల మేరకు పాటించినట్లయితే రైతులకు అనేక రకాలుగా మేలు జరుగుతుందన్నారు. మండలంలోని అన్ని గ్రామాల రైతులకు ప్రతి నిత్యం వ్యవ సాయశాఖ సిబ్బంది అందుబాటులో ఉంటుందని, వ్యవసాయ అభివృద్ధి కోసం తప ్పనిసరిగా వ్యవసాయశాఖ సలహాలు పాటించాలని కోరారు. ఈ సమావేశాల్లో రైతుల సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు కామేశ్వరరావు మృతి

గరిడేపల్లి, జూన్ 11 (ప్రభాతవార్త)



మండలంలోని కీతవారిగూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు జుట్టుకొండ కామేశ్వరరావు(80) మంగళవారం మృతి చెందారు. కామేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులుగా చాలా కాలం పనిచేశారని, ఈప్రాంత కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. సేవాదళ్ అధ్యక్షులుగా ఢిల్లీ, పాట్నాలో జరిగిన అనేక జాతీయ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అనేక కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారని తెలిపారు. ఆయన మృతదేహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన కుటుంబానికి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో రాయినిగూడెం పిఏసిఎస్ ఛైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, బాల్గూరి అంజయ్య, ముత్తినేని సురేష్, పెండెం వీరస్వామి, నాగుల్‌మీరా, జుట్టుకొండ శ్రీనివాస్, జుట్టుకొండ లింగయ్య, కీత మట్టయ్య, కీత అబ్బురం, ఎస్‌కె సైదాహుస్సేన్, చింతకాయల సైదులు, ముత్తినేని సోమయ్య,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రజాప్రతినిధులను అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయాలి

### -ప్రభుత్వ విఫ్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య

<u>భువనగిరి ప్రభాతవార్త:</u>

జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిధిగా ప్రభుత్వ విఫ్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, ప్రత్యేక ఆహ్వానితులుగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విఫ్, ఆలేరు శాసనసభ్యులు మాట్లాడుతూ.. అందరికీ విద్యావకాశాలను కల్పించాలనే రాష్ట్ర ప్రభుత్వం విద్యా కమీషన్‌ను ఏర్పాటు చేస్తున్నదన్నారు. విద్యాశాఖ మీద ప్రత్యేక సమీక్ష నిర్వహించి బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. గ్రామ పంచాయతీ పనులు పురోగతిలో ఉన్నవి వెంటనే పూర్తి చేసుకోవాలని, వర్షాలు ప్రారంభమైనందున రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని, ఎస్టిమేషన్స్ వేసి అనుమతుల కోసం పంపాలని, శాంక్షన్ అయిన పనులను పూర్తి చేసుకోవాలని, గ్రామాలలో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలని, పంచాయతీరాజ్ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పనులను తనిక్షీ చేయాలని, మిషన్ భగీరధ పనులను అత్యంత ప్రాధాన్యతగా భావించి పూర్తి చేసుకోవాలని, ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందించాలని, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సమస్యలు లేకుండా చేయాలని, పైప్ లైన్ల లీకేజీలను అరికట్టాలని, పాఠశాలలు ప్రారంభం అవుతున్నందున విద్యార్థుల సౌకర్యం కోసం మారుమూల ప్రాంతాలలో ఆర్‌టీసీ బస్సులను నడపాలని, అలాగే ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన మహా లక్ష్మి పథకం క్రింద ఉచిత ఆర్‌టీసీ బస్సు సౌకర్యం మహిళలు ఉపయోగించుకునేలా చూడాలని, ఆర్టీసీ బస్సులు అన్ని స్టేజిలలో ఆపాలని, ఆర్టిసి డిపో మేనేజరును ఆదేశించారు. అధికారులు ప్రభుత్వంలో ఒక భాగమని, ఈ ప్రభుత్వం ప్రజాపాలన నిర్వహిస్తున్నదని, అధికారుల పాత్ర గణనీయంగా ఉంటేనే ప్రభుత్వం ముందుకు సాగుతుందని, కష్టంతో కాకుండా ఇష్టంతో పనులు చేసుకుందామని, వర్షాలు వస్తున్నందున జబ్బులు ప్రారంభమవుతాయని, గ్రామాలలో పారిశుధ్య, తదితర పనుల్లో జిల్లా మొదటి స్థానంలో



ఉంటుందనే సంకేతం ఇవ్వాలని, జిల్లాకు మంచిపేరు తెస్తారని ఆశిస్తున్నానని, జిల్లా కలెక్టర్ అన్ని శాఖలతో పనులు తీసుకోవాలని, ఎవరైనా పనిచేయకపోతే ఖచ్చితంగా యాక్షన్ తీసుకోవాలని, ప్రజా ప్రతినిధులందరూ అధికారులతో కలిసి అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వామ్యం అవుదామని అన్నారు. ఏకోపాధ్యాయ పాఠశాలలో అన్ని సబ్జెక్టులను బోధించేలా చర్యలు తీసుకోవాలని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలతో పాఠశాలల వసతులను ఎప్పటికప్పుడు గమనించి పనులు పూర్తి చేయించాలని, పాఠశాలలు తిరిగి ప్రారంభం అవుతున్నందున పిల్లలకు పరిశుభ్రత, పారిశుద్య చర్యలతో శుచిగా, శుభ్రంగా మధ్యాహ్న భోజనం ఏర్పాట్లు చేయించాలని, రోడ్ల మరమ్మత్తులను చేపట్టాలని, మిషన్ భగీరథ పథకం క్రింద ప్రభుత్వం పాఠశాలలన్నింటిలో త్రాగునీరు వసతి కల్పించాలని, మంచినీటి ట్యాంకులను క్లోరినేషన్ చేయించాలని, గ్రామాలలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తతతో ఉండాలని, కొలనుపాక పర్యాటక ప్రాంతం కాబట్టి ఆలేరు కొలనుపాక హైలెవల్ బ్రిడ్జి పనులు చేపట్టాలని కోరారు. సమావేశంలో వ్యవసాయం, పౌర సరఫరాలు, విద్య, పంచాయతీరాజ్, రోడ్లు భవనాలు, నీటిపారుదల, మిషన్ భగరీథ, ఉద్యానవనం, గ్రామీణాభివృద్ధి, వైద్యం, వివిధ సంక్షేమ శాకల జిల్లా అధికారులు కార్యక్రమాల అమలు, లక్ష్యాలను, ప్రగతిని వివరించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్‌లు కే.గంగాధర్, పి.బెన్ షాలోమ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శోభారాణి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బీకూ నాయక్, జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు, మండల పరిషత్ అధ్యక్షులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే కుంభం

### మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే కుంభం

### -పలు సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం

<u>భువనగిరి రూరల్,ప్రభాతవార్త:</u>

భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మంగళవారం పట్టణంలోని అర్బన్ కాలనీ పరిధిలోని ఒకటవ వార్డు, 15వ వార్డు, 10వ వార్డులోని హౌసింగ్ బోర్డులలో పర్యటించారు. వివిధ కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. రైల్వే బ్రిడ్జి అండర్ పాస్ సమస్యలు స్థానికులతో విచారించి తక్షనమే అధికారూల సమక్షంలో సమస్యను పరిష్కరించారు. ఎన్నో సంవత్సరాలుగా అర్బన్ కాలనీ వాసులకు రైల్వే గేట్ సమస్యగా మారి అత్యవసర పరిస్థితుల్లో, ఏదైనా మెడికల్ ఎమర్జెన్సీ వచ్చినప్పుడు ఎలాంటి సదుపాయం లేక బాధపడుతున్నట్లు గ్రహించి తాత్కాలిక అంబులెన్స్, టు వీలర్, త్రీ విలర్ వెళ్లే విధంగా సమస్యను పరిష్కరించారు. అధికారులు, మున్సిపల్ చైర్మన్ బృందంతో చర్చించి వారి సూచనలతో రూ.24లక్షల



నిధులతో ఇట్టి పనులను వెంటనే అమలు చేయాలని కొబ్బరికాయ కొట్టి ప్రారంబించారు. అలాగే పాత స్మశాణ వాటిక డేడ్ అండ్ లైన్ మున్సిపల్ లేఅవుట్ ప్రకారం రోడ్డు పనులను పరిశీలించారు. హౌసింగ్ బోర్డులోని డ్రైనేజీ వ్యవస్థను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమానికి పట్టణ కాంగ్రెసన నాయకులు, స్థానిక యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఆత్మీయ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

<u>ఆలేరు ప్రభాతవార్త:</u>



సిద్ధార్థ విద్యాలయం 2005-2006 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. బడిలో చదువుకున్న విషయాలు, ఉపాధ్యాయులు బోధించిన పాటలను విద్యార్థులు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల వ్యవస్థాపకుడు పాపకరి మాధవరెడ్డి, ప్రధానోపాధ్యాయులు ప్రసన్న, ఉపాధ్యాయులు షాదుల్లా, భాస్కర్, గౌస్, కనకయ్య, విద్యార్థులు మామిడాల భానుచందర్, కొత్త శ్రీకాంత్ రెడ్డి, అబ్బా గోని కిషోర్, బండారు రాజేందర్, రాకేవ్ రెడ్డి, నరేష్, లావణ్య, శ్రావణి, జ్యోతి, సింధు, స్వాతి, సంధ్య, భారత్ తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాకు గురవుతున్న స్మశాణ వాటిక స్థలాన్ని కాపాడాలి

<u>తుర్కపల్లి ప్రభాతవార్త:</u>



కబ్జాకు గురవుతున్న స్మశాణ వాటిక స్థలాన్ని కాపాడాలని, కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి సిల్వేరు దుర్గయ్య అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తుర్కపల్లి మండలం గోపాలపురం గ్రామంలోని సర్వే నెంబర్ 227లో గల స్మశాన వాటిక స్థలాన్ని అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఆక్రమణ చేసుకొని కబ్జా చేస్తున్నారని, అట్టి వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. మండలంలోని అన్ని గ్రామాల్లో అసైన్మెంట్ భూమి అన్యాక్రాంతం అవుతుంటే చూసీచూడనట్టు రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో దాచారం స్వామి, కనకయ్య, మల్లెబోయిన రాజు, కూర యాదగిరి, కూర కర్ణాకర్, చిన్న చంద్రయ్య, నాగాయపల్లి అంబదాసు తదితరులు పాల్గొన్నారు.




# ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ

<u>గుండాల ప్రభాతవార్త:</u>



నూతన విద్యా సంవత్సరం ప్రారంభం దృష్ట్యా గుండాల మండల వనరుల కేంద్రం నుంచి అన్ని గుండాల మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు జాతీయ ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుద్దాల ప్రధానోపాధ్యాయులు, గుండాల మండల్ ఎంఎన్ఓ గంధం చంద్రకళ, వివిధ పాఠశాలల హెడ్మాస్టర్లు శ్రీరంగం నరసయ్య, దారా శ్రీనివాసులు, పరశురాములు, మల్లేష్, సీఆర్‌పీలు దేవనబోయిన లింగయ్య బసవ లింగం, ఎంఐసి నరేష్, కంప్యూటర్ ఆపరేటర్ తాంద్ర శోభన్ బాబు, మెసెంజర్ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిని ముస్లిం మైనారిటీలు

<u>భువనగిరి రూరల్,ప్రభాతవార్త:</u>



రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా ఈద్గాలో ఏర్పాట్లు చేయాలలని, అంజుమన్ ఇస్లాహుల్ ముస్లిమీన్ ఆధ్వర్యలో క్యాంప్ ఆఫీస్‌లో మంగళవారం ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిని కలిసి చర్చించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ చైర్మన్, కమిషర్‌లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అంజుమన్ జిల్లా అధ్యక్షులు ఎం.ఏ.రహీం మాట్లాడుతూ.. ఈనెల 17వ తేదీన రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకొని హైదరాబాద్ చౌరస్తా వద్ద గల ఈద్గాలో, భోనగిరి చెరువు కట్ట కింద గల నూతన ఈద్గాలో ప్రత్యేక ప్రార్థన కోసం ఏర్పాట్లు చేయవలసిందిగా, అదేవిధంగా రెండు ఈద్గాలలో శాశ్వతంగా మౌలిక వసతులు కలిపంచాలని కోరడంతో వెంటనే స్పందిచించిన ఎమ్మెల్యే వసతులు కల్పిస్తానని హామీ ఇవ్వడంతో వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇక్బాల్ చౌదరి అమీన్, మైమన్, షారూఖ్, ఇంతియాజ్, ఇస్తే సుజావుద్దీన్, రఫీ ఉద్దీన్, గౌరీ ఓవైస్ చిస్తి మజార్, హామీద్ పాల్గొన్నారు.

# బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం

### కార్యదర్శి వి.మాధవి లత

<u>భువనగిరి రూరల్,ప్రభాతవార్త:</u>

ప్రపంచ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన దినోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం 9 గంటలకు భువనగిరి జిల్లా కోర్టు ఆవరణలో సదస్సు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.మాధవిలత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశానుసారం, యాదాద్రి భువనగిరి జిల్లా జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం సదస్సు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ సదస్సులో ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, న్యాయవాదులు, వ్యాపారులు, వివిధ కర్మాగారాల యజమాన్యాలు, ప్రజలు పాల్గొని బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు, బాలల హక్కుల పరిరక్షణ కోసం, బడి ఈడు పిల్లలు బడిలో ఉండే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె కోరారు.

# అర్హులైన ప్రైవేట్ టీచర్లకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి

**- ఆర్డీవోకు వినతి**

**- తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గొట్టె నాగరాజు యాదవ్**

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 11 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అర్హులైన ప్రైవేట్ టీచర్లకు ఫణిగిరి రామస్వామి గుట్ట వద్ద సింగిల్ బెడ్ రూం ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని మంగళవారం ప్రైవేట్ టీచర్స్ యూనియన్ నాయకులు హుజూర్‌నగర్ ఆర్డీవో శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించారు. ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గొట్టె నాగరాజు యాదవ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అప్పుడు ఎంపిగా ఉన్న ప్రస్తుత పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి ప్రైవేట్ టీచర్లలో కనీసం 60 శాతం మందికి ఉండటానికి ఇండ్లు లేవని, చాలీచాలని జీతాలతో జీవితం కొనసాగిస్తున్నారని వివరించడం జరిగిందని తెలిపారు. అదే సందర్భంగా ప్రైవేట్ టీచర్లకు సింగిల్ బెడ్ రూం ఇల్లు పేదల కోటాలో కేటాయించాలని కోరడం జరిగిందని, ఈ విషయంలో



ఆయన వెంటనే స్పందించి కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రైవేట్ టీచర్స్ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ విషయంలో న్యాయం చేయాలని ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నామన్నారు. ప్రభుత్వం స్పందించి ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షులు మన్నెం నాగరాజు, పయ్యావుల ప్రకాష్, విజయ్‌కుమార్, భద్రరాజు కవిత, లింగయ్య, నవీన్‌చారి, కోటేశ్వరరావు, హేమలత, రాహుల్, కల్పన తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద దళితులు సేద్యం చేసుకుంటున్న భూములకు పట్టాలివ్వాలి

## ఆర్డీవోకు వినతిపత్రంలో కోరిన ఎమ్మార్పీఎస్ కుటుంబాలు

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 11 ప్రభాతవార్త*

సేద్యం చేసుకొని కడుపులు నింపుకునే పేద దళిత వర్గాల భూములను కాపాడాలని నియోజకవర్గంలోని మేళ్లచెరువు మండలం వేపలమాదారంకు చెందిన నిరుపేదదళితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు ఎమ్మార్పీఎస్ నాయకత్వం ఆధ్వర్యంలో మంగళవారం హుజూర్‌నగర్ ఆర్డీవో శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేళ్లచెరువు మండలం వేపలమాదారం గ్రామంలోని సర్వే.నెం.141నందు ఉన్న సుమారు 40 ఎకరాల భూమిలో ఆప్రాంతానికి చెందిన 60 కుటుంబాలకు చెందిన నిరుపేద దళితులు భూమిని బాగు చేసుకొని సాగు చేసుకుంటున్నట్లుగా తెలిపారు. గ్రామానికి చెందిన భూస్వామ్యభూబకాసురులు ఆ భూమిపై కన్నేసి నిరుపేదలైన మమ్ములను బెదిరించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆక్రమణలకు ప్రయత్నిస్తున్న భూస్వాములకు 20 ఎకరాల భూమి ఉన్నప్పటికీ నిరుపేదల సాగు భూమిపై కన్నేసి సాగు చేయనీయకుండా



భయపెడుతున్నారని వాపోయారు. గత 10సంవత్సరాలుగా భూమిపై ఉన్న నిరుపేదలైన తమకు పట్టాలు ఇప్పించగలరని ఆర్డీవోకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.పి. నియోజకవర్గ ఇంఛార్జ్ బచ్చలకూరి ప్రసాద్, ఎం.ఎస్.పి జిల్లా నాయకులు చింత్రియాల బాలచంద్రుడు, ఎమ్మార్పీఎస్ చింతలపాలెం మండల ఉపాధ్యక్షుడు రామారావు, కార్యదర్శి శ్రీనివాసులు, చింత్రియాల నాగరాజు, బండ్ల రాణి, ఎమ్మార్పీఎస్ గరిడేపల్లి మండల అధ్యక్షులు ఒగ్గు విశాఖ, ఎం.నాగరాజు, నరేష్, డి.స్వాతి, జి.జయేంద్ర, గోపి, రమేష్, వెంకట రాములు, రాణి, సైదమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల దోపిడిని అరికట్టాలి

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 11 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని కోరుతూ హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీనాయకులు మంగళవారం సూర్యాపేటలో జిల్లా విద్యాధికారి (డీఈవో)కు వినతిపత్రం అందించి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలునిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు, యూనిఫాంలు, టై, బెల్ట్‌లు వంటివి ఇష్టం వచ్చిన రీతిలో అధిక ధరలకు అమ్ముకోవడంతోపాటు ఎల్‌కెజి, యుకెజి కోర్సులకు రూ.20 వేల నుండి రూ.30 వేల వరకు ముక్కు పిండి వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రైవేట్ పాఠశాలలు రకరకాల పేర్లతో ఐఐటి, బిట్స్ పిలానీ, ఎం.సెట్ బ్యాచ్‌ల పేరుతో 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు రూ. లక్ష నుంచి రూ.2 లక్షలు వసూలు చేస్తున్నారని ఈ విషయంలో కొంత మంది విద్యాధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తుండటం వల్ల వారి దోపిడికి



అడ్డు లేకుండా పోయిందని అన్నారు. విద్యాధికారులు ఈ విషయంపై దృష్టి పెట్టి పాఠశాలలకు వెళ్లి విజిలెన్స్ కమిటి ద్వారా విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంటు నాగరాజు, శీలం వెంకీ, ఆవులపాటి శ్రీనివాస్, పోతురాజు విజయ్, పి.ఉపేందర్, గుండా గోపి, బి.సతీష్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్‌లో ప్రతిభ చూపిన విద్యార్థినికి అభినందన

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 11 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో 2020–21 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన బలుపునూరి మేఘన ఆలిండియా నీట్‌లో 632/720 మార్కులు పొంది జాతీయ స్థాయిలో 45675 ర్యాంక్, ఈడబ్ల్యుసి కేటగిరిలో 5959 ర్యాంకును సాధించింది. ర్యాంక్ పొందిన మేఘనను పాఠశాల హెడ్ మాస్టర్ పోసాని వెంకటరమణారావు, డీన్ ప్రేమ్‌సాగర్‌లు, ఉపాధ్యాయులు చిరు సత్కారం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం పోసాని వెంకట రమణారావు మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే పోటీ పరీక్షలకు శిక్షణ, అవగాహన కల్పించడం వల్ల రాణించే అవకాశం ఉందన్నారు. పాఠశాలలో ఇలాంటి శిక్షణ అందించడం వల్లనే విద్యార్థులకు జాతీయ స్థాయి జెఈఈ, నీట్, ఎంసెట్ వంటి పోటీ పరీక్షల్లో విజేతలవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## హుజూర్ నగర్ వార్త

# ప్రభుత్వ పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఉచితంగా నాణ్యమైన విద్యాబోధన

*మేళ్లచెరువు జూన్ 11 ప్రభాతవార్త*

మండలంలోని రామాపురం గ్రామంలో మంగళవారం జరిగిన బడి బాట కార్యక్రమాల్లో ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఒక్క రూపాయి ఫీజు లేకుండా 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఉచితంగా నాణ్యమైన విద్యా బోధన విద్యార్థులకు లభిస్తుందని అన్నారు. దీంతోపాటు ఉచిత మధ్యాహ్న భోజనం, భోజనంలో గుడ్లు, పౌష్టికాహారాలు, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత నోట్ పుస్తకాలు, ఉచితంగా ఏకరూప యూనిఫాం డ్రస్‌లు. డిజిటల్ టి.వి ల ద్వారా విద్యా బోధన, క్రీడా ప్రాంగణములు, క్రీడల శిక్షణ, ప్రతి పాఠశాలలో లైబ్రరీ, ఉచితంగా మినరల్ వాటర్, పాఠశాల కమిటీల విద్యార్థులకు అన్ని వసతులు కల్పన అందిస్తున్నామన్నారు. ఉన్నతమైన విద్యార్హత, అంకిత భావం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే మెరుగైన విద్యా బోధన, విద్యార్థులకు అందుతుందని తెలిపారు. తల్లిదండ్రులంతా తమ తమ విద్యార్థులను ఆర్థిక భారం లేకుండా అన్ని రకాల సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పుర వీధుల్లో ర్యాలీలు నిర్వహించారు. ఇంటింటికి బడి బాట కార్యక్రమాలను ప్రచారం చేశారు. ఈ కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీలు, విద్యారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమా చాలీసా పారాయణములు

*మేళ్లచెరువు జూన్ 11 ప్రభాతవార్త*

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమా చాలీసా పారాయణములు, సింధూరంతో అలంకరణ, వివిధ రకాల పుష్పమాలలతో అలంకరణ, సహస్రనామ అర్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, అన్నప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, విశేషఅర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ శెట్టి రాజకుమార్, సుదర్శనం మోహన కృష్ణమాచార్యులు, కృష్ణప్రసాద్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ప్రారంభం

**కార్పొరేషన్, జూన్ 11, ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఖాజీపుర ఖమ్మం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొన్నారు. అయిదేళ్ల వయసున్న పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని ప్రభుత్వ పాఠశాలకు పంపించేలా తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు. మన ఊరు మన బడి పనులతోపాటు పాఠశాలలో తాగునీరు,మరుగుదొడ్డు, ఫ్యాన్లు, సౌకర్యాలను మేయర్ అడిగి తెలుసుకున్నారు. 26వ డివిజన్‌లో ఉపాధ్యాయులు ఇంటికి వెళ్లి పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతిన నుండి 10వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం రుచికరమైన, నోట్‌బుక్స్, 2జతల యూనిఫామ్, అనుభవం కల్గిన నిష్ణాతులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన నిర్వహించబడునని కరపత్రం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్.నారాయణ, ప్రభుత్వ ప్రాథమిక ప్రధానోపాధ్యాయులు ఎమ్.రవి, ఏపిపిసి చైర్‌పర్సన్ ఫాతిమా, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ మారి పంతాన్ని నెగ్గించుకున్న ఎమ్మెల్యే మందుల శామ్యూల్

మోత్కూర్ (ప్రభాతవార్త):
తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్, యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ రాష్ట్ర ఆయిల్ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొంది. బీఆర్ఎస్ ఆవిర్భావం నుండి బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, ఎస్సీ సెల్ అధ్యక్షునిగా, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్‌గా పనిచేసిన మందుల శామ్యూల్ మోత్కూర్, అడ్డగూడూరు మండలాల్లో పార్టీ కార్యక్రమాలకు కంచర్ల రామకృష్ణారెడ్డి దూరం పెట్టారు. అంతేకాకుండా పార్టీలో ఉండకుండా ఉండటానికి తీవ్ర ఇబ్బందులు పెట్టడంతో ఎమ్మెల్యే ఎన్నికలకు నెల రోజుల ముందు పార్టీ మరి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి బ్రదర్స్ ఆశీర్వాదంతో తుంగతుర్తి ఎమ్మెల్యే కాంగ్రెస్ టికెట్ ఇవ్వడంతో భారీ మెజారిటీతో గెలుపొందారు. దీనితో అవకాశం ఇవ్వడంతో వచ్చిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ అవకాశం కోసం ఎదురుచూస్తూ కంచర్ల రామకృష్ణారెడ్డి ప్రధాన శిష్యుడైన అడ్డగూడూరు సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లుపై అవిశ్వాసం పెట్టి కాంగ్రెస్ పార్టీకి చెందిన నిరంజన్‌కు సింగిల్ విండో చైర్మన్ పదవి ఇప్పించారు. అనంతరం మోత్కూర్ మున్సిపల్ చైర్మన్‌పై కన్వీనర్ కాంగ్రెస్, బీఆర్ఎస్ మున్సిపల్ చైర్మన్ తీపి రెడ్డి సావిత్రమ్మపై అవిశ్వాసం తెరలేపి తన మిత్రుడైన గుర్రం లక్ష్మీ నరసింహారెడ్డి భార్యను గుర్రం కవితను మున్సిపల్ చైర్మన్ చేశారు. అనంతరం కంచర్ల రామకృష్ణారెడ్డి తన సొంత కుమారుడైన కంచర్ల అశోక్ రెడ్డి మోత్కూర్ సింగిల్ విండో చైర్మన్‌గా కొనసాగుతున్నారు. అతనిపై అవినీతి ఆరోపణ రావడంతో అదును చూసిన కాంగ్రెస్ కంచర్ల అశోక్ రెడ్డిపై మంగళవారం అవిశ్వాసం పెట్టి అవిశ్వాసాన్ని నెగ్గించారు. కాంగ్రెస్ గూటికి చేరిన పేలపూడి వెంకటేశ్వర్లు సింగిల్ విండో చైర్మన్ చేయడం కోసం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో దీనితో పార్టీ మారి కాంగ్రెస్ చేరిన మందుల శామ్యూల్ ఎమ్మెల్యేగా గెలిచి తన పంతాన్ని నెగ్గించుకున్నారు. పార్టీ మారినందుకు అవకాశం లభించి ఎమ్మెల్యే గెలుపొందడం, ఎమ్మెల్యే గెలిచిన తర్వాత ప్రధానంగా తనను అడ్డుకున్న కంచర్ల రామకృష్ణారెడ్డి అనుచరులను అవిశ్వాసంతో తప్పించి కాంగ్రెస్ పార్టీకి చెందిన వారిని ఆ స్థానంలో కూర్చోబెట్టడం తన పంతం నెగ్గించుకుంటున్నాడని పలువులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.






## మాలిపురంలో బడిబాట కార్యక్రమం

తిరుమలగిరి (ప్రభాతవార్త):



మాలిపురం గ్రామంలోని ఎంపీయుపీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థుల నమోదులో భాగంగా టీచర్స్ ఇంటింటి ప్రచారం చేస్తూ ఐదు సంవత్సరాలు నిండిన విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులకు పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనంతో పాటుగా గుణాత్మక విద్య, నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తున్నాము అని, మన పాఠశాల నుండి ప్రతి సంవత్సరం గురుకుల, మోడల్ స్కూల్ పోటీపరీక్షలలో సీటు సాధిస్తూ విస్తున్నారు. ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థినులు పర్వతం రిబిక, ఎదురుగట్ల సుప్రియలు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల తుంగతుర్తిలో సీట్ సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మారయ్య, కందుకూరి అంజయ్య, ఆనంద భాస్కర్, చక్రు నాయక్, గుడిపాటి నరేష్, అజయ్‌కుమార్, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలి

అడ్డగూడూరు (ప్రభాతవార్త):



ఫెర్టిలైజర్స్ యాజమాన్యాలు ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని యాదగిరిగుట్ట ఏడిఏ పద్మావతి సూచించారు. మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఎంటర్ ప్రైసెస్, ఆర్ సీఎస్ పామ్ హబ్, ఉప్పుల శ్రావణ్ ఫెర్టిలైజర్, ఏఆర్ఎస్ కె ఏరువుల దుకాణాల్లో మంగళవారం జిల్లా విత్తనాల ఇంటర్నల్ స్క్వాడ్ అధికారులతో కలిసి తనిఖీ నిర్వహించారు. ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు తప్పకుండా బిల్లులు ఇవ్వాలని పేర్కొన్నారు. ఆ బిల్లులను పంటకాలం ముగిసే వరకు రైతులు భద్రపరుచుకోవాలని సూచించారు. ఎరువుల దుకాణాల యాజమాన్యులు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని, లేనిచో కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రోజువారి విక్రయాల వివరాలను రిజిష్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఇన్వాయిస్, డీసీలు ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని తెలిపారు. ఈ తనిఖీల్లో అధికారులు దుర్గేశ్వరి, అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## అరాచకపు అవిశ్వాసం, అశోక్ రెడ్డి

మోత్కూర్ (ప్రభాతవార్త):



మంగళవారం మోత్కూర్ సింగిల్ విండో బ్యాంక్‌లో తనపై పెట్టిన అవిశ్వాస తీర్మానం అరాచకమైనదని, అక్రమమైనదని సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి వాపోయారు. సహకార సంఘం చట్ట ప్రకారం మూడు సార్లు బ్యాంక్ సమావేశానికి హాజరుకానీ డైరెక్టర్లను తొలగించే అధికారం చైర్మన్, సహకార సంఘానికి ఉంటుంది అన్నారు. అందులో భాగంగానే సంఘం డైరెక్టర్లు బయ్యని చంద్రశేఖర్, ఆకుల వెంకటేశ్వర్లు, మూడు సార్లు సమావేశానికి హాజరుకాకపోవడంతో వారిపై అనర్హత వేటు వేయడం జరిగిందన్నారు. అయినప్పటికీ నాపై అవిశ్వాసం తీర్మాన నోటీస్ కాపీలో వారి సంతకాలు చెల్లవు అని, ఈనెల 18వ తేదీ వరకు స్టే విధించిన ట్రిబ్యునల్ కోర్టు కాపీని డీసీఓకి అందించినప్పటికీ ఇచ్చిన తీర్పు ఉల్లంఘిస్తూ ఏకపక్షంగా సమావేశం నిర్వహించడం సరికాదు అన్నారు. డీసీఓ కాంగ్రెస్ పార్టీ ఏజెంట్‌గా వ్యవహరిస్తూ నేను కూడా కోర్టులో చూసుకుంటానని నన్నే బెదిరిస్తూ మాట్లాడడం ఎంతవరకు కరెక్ట్ అన్నారు. చట్ట ప్రకారం కాకుండా, సహకార సంఘం చట్ట నియమ, నిబంధనలకు విరుద్ధంగా ఈనెల 18వ తేదీ వరకు స్టే విధించినప్పటికీ అధికార దాహంతో నిర్వహించిన ఈ సమావేశం చెల్లదని అన్నారు.

## పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

తిరుమలగిరి (ప్రభాతవార్త):



తిరుమలగిరి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం చేత సరఫరా కాబడిన పాఠ్యపుస్తకాలను మండల పరిధిలోని పాఠశాలలకు అందజేయడం జరిగింది. పాఠశాల పునఃప్రారంభం మంగళవారం నుండి జూన్ 12వ తేదీన విద్యార్థులకు అందజేయాలని మండల విద్యాధికారి ఐ.శాంతయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి డి.శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.అశోక్ రెడ్డి, ఉపాధ్యాయులు దస్తగిరి, ఉపేందర్, సీఆర్‌పీలు కే.సత్యనారాయణ, జి.సోమేష్, ఎల్‌డీపీ పీ.శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పోరేట్ చేతిలో కీలుబొమ్మ బిజెపి సర్కార్

హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 11 (ప్రభాతవార్త)
కార్పోరేట్ల చేతిలో కీలుబొమ్మగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మారిందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ శాసనసభాపక్ష నేత జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని శ్రీనివాసపురంలో హుజూర్‌నగర్ డివిజన్ పరిధిలోని నాయకుల, కార్యకర్తల రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఛాయ్‌వాలా అని చెప్పుకుంటూ ప్రధాని నరేంద్ర మోడీ 10 సంవత్సరాలుగా దేశంలోని ప్రభుత్వ ఆస్తులను అమ్మి కార్పోరేట్ శక్తులకు పంచి పెడుతూ పేద, మధ్యతరగతి ప్రజలపై ఇష్టానుసారంగా పన్నులు వేస్తూ దోచుకోవడం జరుగుతుందన్నారు. ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజల విశ్వాసం కోల్పోయి అత్తెసరు సీట్లతో మిత్రపక్షాలు సహాయంతో అధికారంలోకి రావడం జరిగిందన్నారు. రాముడి పేరుతో కాశ్మీర్ పేరుతో గతంలో ఓట్లు దండుకున్న మోడీకి ఈసారి కాశ్మీర్, అయోధ్యలోని ప్రజలు ఓడించి బుద్ధిచెప్పారన్నారు. ఈసారి ఎన్నికల్లో వామపక్షాల బలం కేరళ, త్రిపుర, పశ్చిమ బెంగాల్‌లో పెరిగిందని అన్నారు. 10 సంవత్సరాల పాలనలో కెసిఆర్ దొరతనంతో పాలన చేసి ఫాంహౌస్‌కే పరిమితమయ్యారని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తామిచ్చిన హామీలు రుణమాఫీ, డబుల్ బెడ్ రూం ఇండ్లు, పించన్ల పెంపు వంటి పథకాలు అమలు చేయకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. కేంద్రంలోబిజెపి ప్రభుత్వం సైతం ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో పార్టీ నాయకురాలు తంగెళ్ల వెంకటచంద్ర పార్టీజెండాను ఆవిష్కరించగా కార్యక్రమంలో జిల్లా సీపీఎం కార్యదర్శివర్గసభ్యులు నాగారపు పాండు, కొలిశెట్టి యాదగిరిరావు, నాయకులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు, పాండునాయక్, పోసనబోయిన హుస్సేన్, బాలునాయక్, ములకలపల్లి రాములు, శీలం శ్రీను, మదూరి నర్సింహాచారి, తంగెళ్ల గోపరాజు, వెంగళరెడ్డి నారాయణరెడ్డి, లక్ష్మినర్సమ్మ, పారుపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## మోత్కూర్ సింగిల్ విండో చైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాసం

మోత్కూర్ (ప్రభాతవార్త):



యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ సింగిల్ విండో చైర్మన్‌పై పెట్టిన అవిశ్వాసం నెగ్గినట్లు డిసిఓ ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. మంగళవారం సింగిల్ విండో కార్యాలయంలో జరిగిన అవిశ్వాస తీర్మానానికి 13 మంది సభ్యులకు అవిశ్వాసం 9 మంది అవసరం ఉండగా 11 గంటలకు ప్రవేశపెట్టిన అవిశ్వాసం కంచర్ల అశోక్ రెడ్డిపై నెగ్గినట్లు ఆయన తెలిపారు. సింగిల్ విండో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బుధవారం కొత్త చైర్మన్ ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు జిల్లా డిసిఓ అధికారి తెలిపారు.

# పనులు నాణ్యతతో చేపట్టాలి

## -స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

రహదారుల పనులు నాణ్యతతో చేపట్టాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం సమావేశ మందిరంలో నియోజకవర్గ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో పంచాయతీరాజ్, ఐటీడీఏ ఏటూరు నాగారం గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో చేపడుతున్న రహదారుల పనులను జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా ఆధ్వర్యంలో సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ విద్య, వైద్యంకు సంబంధించిన పనులకు అత్యంత ప్రాధాన్యత కల్పించాలన్నారు. (సీడీఎఫ్) నియోజకవర్గ అభివృద్ధి (ఎస్‌డీఎఫ్) రాష్ట్ర అభివృద్ధి నిధులు (ఎంఒ-ఎంబీ) అమ్మ ఆదర్శ పాఠశాల నిధులు, (ఈజీఎస్) ఉపాధిహామీ పథకం, (ఎన్‌హెచ్‌ఎం)జాతీయ ఆరోగ్యమిషన్ కింద పనులకు విడుదల చేసిన నిధులను సకాలంలో విని యోగించి పాఠశాలల్లో అదనపు వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే అదనంగా నిధుల కొరకు కృషి చేస్తామన్నారు. ప్రజలకు ఉపయోగకరమైన ప్రాధాన్యత గల రహదా రులను మాత్రమే చేపట్టాలన్నారు. ప్రస్తుతం చేపట్టిన పనులు డిసెంబరు నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో 89పనులకు గాను 29మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని మిగతా పనులు త్వరితగతిన చేపట్టి సత్వరమే పూర్తి చేయాలన్నారు. అదే విధంగా ట్రైబల్



వెల్ఫేర్ ఆధ్వర్యంలో 33పనులు ఉండగా 9మాత్రమే పూర్త య్యాయని మిగిలిన పనులను త్వరితగతిన చేపట్టాలన్నారు. జాప్యం తగదన్నారు. 95-96సంవత్సర కాలంలో చేపట్టిన రహదారులు నేటికీ నాణ్య తతో ఉన్నాయని, 2000సంత్సరం తరువాత చేపట్టిన రహదారి పనులలో నాణ్యత లేకపోవడం పర్యవేక్షణ లోపంగా ప్రస్ఫుట మవుతున్నదన్నారు. రహదారి నిర్మాణ పనులలో అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాలలో బంజార భవన్ నిర్మాణాలకు నిధులు ఉన్నాయని వెంటనే నిర్మాణం కొరకు స్థలం మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజక వర్గంగా ఉన్నందున డివిజన్‌స్థాయిలో కార్యాలయాల ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, పంచాయతీరాజ్‌శాఖ ఎస్‌ఈ కె.రఘువీరారెడ్డి, ఐటీడీఏ ఏటూర్‌నాగారం ట్రైబల్ వెల్ఫేర్ ఈఈడీ వీరభద్రం, పంచాయతీరాజ్ శాఖ ఈఈ చంద్రశేఖర్ డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

# జిల్లాలోని ఆసుపత్రుల్లో విస్తృత తనిఖీలు

## -ప్రతి హాస్పిటల్‌లో ధరల పట్టిక ఏర్పాటు చేయాలి

## -డాక్టర్ సి.హెచ్ బిందుశ్రీ



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ప్రభాతవార్త

జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి ఆదేశాల మేరకు పివో ఎంహెచ్‌ఎన్ డాక్టర్ సి.హెచ్ బిందుశ్రీ మంగళవారం మున్సిపాలిటి పరిధిలోని పలు ఆసుపత్రుల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ మేరకు మైత్రి సూపర్‌స్పెషాలిటి హాస్పిటల్, వీర్స్ డయాగ్నోస్టిక్ సెంటర్, విజయాస్ మల్టీ స్పెషాలిటి హాస్పిటల్ తదితర ఆసుపత్రుల్లో అల్ట్రా సౌండ్ స్కానింగ్ రికార్డులను, స్కానింగ్ మిషన్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేడియాలజిస్టులు, గైనకాలజిస్టులు మాత్రమే గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేయాలన్నారు. అదేవిధంగా స్కానింగ్ సెంటర్లలో ధరల పట్టికను ఏర్పాటు చేయాలన్నారు. గర్భిణీ స్త్రీ యొక్క పిండం ఆడ, మగ అని చెప్ప కూడదని అలా చెప్పడం పిసిపిఎన్‌డిటి యాక్ట్-1994 చట్టం ప్రకారం నేరమని, ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే రూ.10వేల జరిమానా విధిం చడం జరుగుతుందన్నారు. ఆమె వెంట డిపిహెచ్‌ఎన్‌వో కావేటి మంగమ్మ, అరుణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

# నగరానికి తమిళనాడు అధికారుల బృందం

## మేయర్, కమిషనర్‌తో భేటీ

## శానిటేషన్ విధానాలు వివరించిన మేయర్

పోచమ్మ మైదాన్, ప్రభాతవార్త

వరంగల్ మహానగరంలో అమలు చేస్తున్న శానిటేషన్ విధానాల అధ్యయనానికి తమిళనాడుకు చెందిన మున్సిపాలిటీ అధికారుల బృందం మంగళవారం నగరంలో క్షేత్రస్థాయిలో పర్యటించింది. నగర సందర్శనలో భాగంగా బల్దియా ప్రధాన కార్యాలయంలో నగర మేయర్ గుండు సుధారాణిని మున్సిపల్ అధికారుల బృందం కలిసింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మేయర్ వరంగల్ నగరంలో అమలు చేస్తున్న అత్యాధునిక శానిటేషన్ పద్ధతులను తెలియజేశారు. జిడబ్ల్యుఎంసి నిర్వ హిస్తున్న మలశుద్ధి నిర్వహణ (ఎఫ్‌ఎస్‌టిపి)ల అధ్యయనంలో భాగంగా అమ్మవారిపేటలో గల కేంద్రాన్ని సందర్శించి ప్లాంట్ ట్రీట్మెంట్‌ల సామర్థ్యం ఎంత, నిర్వహణ చేసే వారు. విధి విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఉత్పత్తి అయ్యే సహా అంతనయ ఉత్పన్నాలు గురించి వివరించారు. అమ్మ వారిపేటలో మరో 150 ఎంఎల్‌డి ఎఫ్‌ఎస్‌టిపి త్వరలో వినియో గంలోకి వస్తుందని మేయర్ ఆశాభావం వ్యక్తం చేశారు. బల్దియాలో పారిశుధ్య నిర్వహిణ తీరును బృందం ప్రశంసిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఎఫ్‌ఎస్‌టిపిల నిర్వహణలో స్వయం సమఆయక మహిళా బృందాలను భాగస్వామ్య చేయడం, బంకా బయో వారిచే నిర్వహించే ట్రీట్‌మెంట్ విధానం, మండించి మల వ్యర్థాలను మెన్యూర్ (ఎరువుగా) మార్చే ప్రక్రియ గురించి హోజ్ హోల్డ్‌స్న డి-స్లడ్జింగ్ పద్ధతులను వివరించారు. ఈ ప్రక్రియలు భాగంగా సిబ్బంది , పిపిఈ కిట్ల వినియోగం, మనుషుల ద్వారా కాకుండా యంత్రాల



ద్వారా సెప్టిక్ ట్యాంకులను శుభ్రపరచడంతో పాటు బల్దియా ప్రయోగాత్మకంగా 53వ డివిజన్ ఆదర్శ్ కాలనీలో ప్రారంభించిన సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ ప్రక్రియ విధానాన్ని స్థానికులకు అడిగి తెలుసుకున్నారు. పారిశుధనయ సిబ్బంది ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు, సిబ్బంది ఆరోగ్యం పట్ల జిడబ్ల్యుఎంసి తీసుకుంటున్న చర్యలు మేయర్ వారికి వివరించారు. 14420 టోల్‌ఫ్రీ నెంబర్ గురించి నగర వాసుల్లో చైతన్యం కలిగించడంతో పాటు ప్రతి మూడు సంవత్సరాలకు కొకసారి సెప్టిక్ ట్యాంక్‌లను క్లీనింగ్ చేయిస్తున్నట్టు మేయర్ తెలిపారు. జిడబ్ల్యుఎంసి అనుసరిస్తున్న విధానాలను క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసిన అధికారులు ప్రత్యేకంగా అభి నందించారు. నగరం ఒక లెర్నింగ్ ప్లాట్‌ఫాం (నేర్చుకునే వేదిక) లా ఉంది కితాబిచ్చారు. అనంతరం తమిళనాడు బృందం జిడబ్ల్యుఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడేను క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ కార్య క్రమంలో బల్దియా ముఖ్య ఆరోగ్యధికారి డా.రాజేష్, అస్కి ప్రతినిధులు డా.రాజ్‌మో హన్‌రెడ్డి, ఓం ప్రకాశ్, తమిళనాడు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# రైతు నేస్తాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

నర్సంపేట, ప్రభాతవార్త



రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య సూచించారు. హైదరాబాద్ నుండి నిర్వహించిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో విస్తరణ కార్యకలాపాలు బలోపేతం చేయడం కొరకు రైతులలో నూతన సాంకేతిక పరిజ్ఞానంపై విస్తృత అవగాహన కల్పించుటకు పలు సూచనలు చేశారు. నర్సంపేట కేంద్రంలోని రైతు వేదిక నుంచి రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జిల్లా వ్యవసాయ అధికారి ఉషాద యాల్‌తో కలిసి హాజరయ్యారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులు ఆవిష్క రణలు క్షేత్రస్థాయిలో తీసుకెళ్లడం కొరకు ప్రతి మంగళవారం శుక్రవారం విస్తరణాధికారులు రైతులతో రైతు నేసత్తం పేరిట రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాగు రంగానికి సాంకేతికతను అనుసంధానం చేస్తూ రైతు సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని ఉద్దేశంతో నిర్వహిస్తున్నట్లు రైతులు వ్యవసాయ రంగంలో పాటు అనుబంధంగా చేపలు పాడి పశువుల పెంపకం వంటివి చేపట్టాలన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి పొందేలా రైతులు నూతన అలవాట్లను, విధానాలను అలవాటు చేసుకోవాలని సూచించారు. రైతు నేస్తం కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు అధికారులు పాల్గొంటా రని, రైతులు సమస్యలను వారి దృష్టికి పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉషదయాల్, ఆర్డీవో కృష్ణవేణి, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ముంపు నివారణకు పటిష్ట చర్యలు చేపట్టండి

## బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

## హన్మకొండ, వరంగల్ లోతట్టు ప్రాంతాల సందర్శన

పోచమ్మ మైదాన్, ప్రభాతవార్త

వరంగల్, హన్మకొండ జంట నగరాల్లోని ముంపు ప్రాంతాల్లో వరద ముంపు నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఇంజనీరింగ్ శానిటేషన్ అధికారులను ఆదేశించారు.

మంగళవారం హన్మకొండ పరిధిలోని లోతట్టు ప్రాంతాలైన రామకృష్ణ కాలనీ, ఎస్‌బిహెచ్ బ్యాంకు కాలనీ, ప్రగతి నగర్ కాలనీ, సమ్మయ్య నగర్, నయీం నగర్, బొక్కలగడ్డ, హన్మకొండ బస్టాండ్ రోడ్డు ప్రాంతాలతో పాటు వరంగల్ పరిధిలోని లోతట్టు ప్రాంతాలైన రామన్నపేట 12 మోరీల ఏరియా, ఎన్టీఆర్ నగర్, సంతోష్ మాతా కాలనీ, ఖమ్మం బైపాస్ రైల్వే బ్రిడ్జి బిఆర్‌నగర్, నాని గార్డెన్ ఏరియా, కడిపికొండ రోడ్ ఏరియా, డికెనగర్, గరీబ్ నగర్, మైసయ్య నగర్, గాంధీ నగర్ ప్రాంతాల్లో పర్యటించి చేపట్టాల్సిన చరనయలపై కమిషనర్ అధికారులకు తగు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భారీ వర్షాలు కురిసే క్రమంలో ఇంజనీరింగ్, శానిటేషన్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ సమిష్టితో పని చేసి నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా బల్దియా పరిధిలోని లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని నీరు నిల్వ ఉంటే ఆవసరం మేరకు కచ్చా కాలు వల్లో ఎప్పటి కపుడు వ్యర్థా లను తీసి నీరు ఆగ కుండా చూడాలని, డ్రైనేల్లో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటి



కపుడు పూడిక తొల గించాలని అన్నారు. ఈ కార్య క్రమంలో ఎస్‌ఈ కృష్ణా రావు, సిఎంహెచ్‌ఓ డా.రాజేష్, డిప్యూటీ కమిషనర్ రవీందర్ కృష్ణారెడ్డి, ఈఈలు రాజయ్య, శ్రీనివాస్, ఎసిపి శ్రీనివాసరెడ్డి, శానిటరీ సూపర్ వైజర్‌లు సాంబయ్య, నరేందర్, డిఈలు, టిపిఓలు, ఏఈలు, బిల్డింగ్ ఇన్స్‌పెక్టర్లు, ఎస్‌ఐలు తదితరులు పాల్గొన్నారు.

### ముంపు ప్రాంతాల్లో కమిషనర్ పర్యటన

బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే 28వ డివిజన్‌లో లోతట్టు ప్రాంతాలైన సంతోషిమాత కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, సాయినగర్ కాలనీలను సంద ర్శించారు. నీట మును గుతున్న ప్రాంతాల సమస్యల పరిష్కారానికి రూ. 158 కోట్లు కేటా యించడం జరిగిందని, ఇందుకు సంబంధించి పనులను ప్రారంభించడానికి సూచనలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, డివిజన్ అధ్యక్షుడు కురిమిళ్ల సంపత్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో పాఠశాలలు ప్రారంభించాలి

### కలెక్టర్ ఎస్.వెంకట్రావు




**ప్రభాతవార్త, సూర్యాపేట :** పండుగ వాతావరణంలో ప్రభుత్వ పాఠశాలను ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు. మంగళవారం వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సీ.హెచ్.ప్రియాంకతో కలిసి కలెక్టర్ వెబ్ఎక్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .. అన్ని ప్రభుత్వ పాఠశాలలు పరిశుభ్రంగా ఉంచాలని, అద్దంలా మెరవాలని, మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి పాఠశాలలో ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ కార్యక్రమం చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల వద్ద స్వాగత ద్వారాలు ఏర్పాటు చేయాలని, పండుగ వాతావరణం కనిపించాలని, మున్సిపల్ పరిధిలోని పాఠశాలలో మున్సిపల్ చైర్ పర్సన్‌లను ఆహ్వానించి దుస్తులు, పుస్తకాలను పంపిణీ చేయాలని సూచించారు. ప్రభుత్వం స్వయం శక్తి సంఘాలతో దుస్తులు కుట్టించి పంపిణీ చేస్తుందని, సంఘాలను ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం వారికి ఏకరూప దుస్తులు తయారీని వారికి ఇచ్చిందని ఇట్టి విషయాన్ని అన్ని పాఠశాలలో పంపిణీ అనంతరం అందరికి తెలిసే విధంగా తెలపాలన్నారు. ఎంఈవోలు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, మండల స్పెషల్ ఆఫీసర్‌లు పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. 13వ తేదీన మందిరాలలో సీజనల్ వ్యాధులు ప్రజలకుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలని ఏఎన్ఎంలో అంగన్‌వాడీలు, ఆశావర్కర్‌లను అవగాహన కార్యక్రమంలో పాల్గొనే విధంగా చేసి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల యొక్క లార్వా దశ గురించి వారికి అవగాహన పొందేలా తెలిపాలని కలెక్టర్ పేర్కొన్నారు. అన్ని చోట్ల మస్కిటో ఫాంగింగ్ జరపాలని మహిళా సంఘాల ద్వారా ఆయిల్‌బాల్స్ తయారీ చేపట్టాలని, దీని కొరకు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. బడిబాట కార్యక్రమాన్ని కూడా పెద్ద ఎత్తున చేపట్టాలని బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, కొంతమంది ఎంపీడీవోలు సరిగ్గా స్పందించడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని, జాగ్రత్తగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో, తహసిల్దార్‌లు, ఎంఈవోలు, ఎంపీడీవోలు, ఎంపీవోలు పాల్గొన్నారు.

# బోర్డులకే పరిమితం ...




నిరుపయోగంగా క్రీడాప్రాంగణాలు

పట్టించుకోని అధికారులు

మౌళిక వసతులు కల్పించని వైనం

ఆటలకు దూరమవుతున్న క్రీడాకారులు

నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం

**గుండాల, ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన క్రీడాప్రాంగణాలు కేవలం బోర్డులకే పరిమితం అవుతున్నాయి. కనీసం వసతులు, నిర్వహణను అధికారులు పట్టించుకోకపోతుండడంతో హాస్యాస్పదంగా ప్రాంగణాలు తయారవుతున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 17 మండలాల పరిధిలో గల 421 గ్రామపంచాయతీల్లో క్రీడా ప్రాంగణాలకు గత ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. వేలాది రూపాయలు వెచ్చించి క్రీడా ప్రాంగణాలకు శ్రీకారం చుడితే అధికారుల అలసత్వంతో



గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు క్రీడాప్రాంగణాల సేవలు అందని ద్రాక్షలా తయారయ్యాయి. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడలను ప్రోత్సహిస్తూ యువతను తాము ఎంచుకున్న క్రీడల్లో శిక్షణ పొందడానికి గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఆశయం ఎంతో మంచిది అయినప్పటికి అధికారుల అలసత్వంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతుంది. ప్రతి గ్రామపంచాయతీలో క్రీడాప్రాంగణం ఏర్పాటుకు సుమారుగా ఎకరం స్థలం విస్తీర్ణం తగ్గకుండా ఉండాలని అధికారులకు ఆదేశాలు ఇస్తే ప్రతి రెవెన్యూ అధికారికి సంబంధిత గ్రామపంచాయతీకు స్థలాన్ని అప్పగించారు. విద్యార్థులను యువకులు వ్యాయామంతో కాపాడుకుంటారని భావించారు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం జిల్లా పరిధిలోని కొన్ని గ్రామపంచాయతీల్లో క్రీడా ప్రాంగణాలను ప్రజలకు ఉపయోగకరంగా లేని ప్రదేశాల్లో క్రీడాప్రాంగణం బోర్డులు పెట్టి అప్పటి ప్రజాప్రతినిధులు చేతులు దులుపుకున్నారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు.

### కనిపించని క్రీడా సామాగ్రి

యాదాద్రి జిల్లాలోని ఏ ప్రాంగణంలో కూడా క్రీడాసామాగ్రి కనిపించకపోవడం గమనార్హం. గ్రామీణ క్రీడా ప్రాంగణాల ముందు ఓ ఆర్చీని ఏర్పాటు చేసి అందులో ఖోఖో, వాలీబాల్, లాంగ్‌జంప్ చేసేందుకు సామాగ్రిని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా యువత వ్యాయామం చేసేందుకు బార్ డబుల్స్ క్రీడాప్రాంగణం చుట్టూ నాటే మొక్కలను రెండు సంవత్సరాల పాటు ఓ వాచ్‌మెన్‌ను నియమిస్తామని అప్పటి ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉండగా క్రీడాకారులకు పంపిణీ చేసిన క్రీడా సామాగ్రిని సైతం అనేక గ్రామపంచాయతీలోనే మూలుగుతున్నట్లు సమాచారం. గత ప్రభుత్వం







క్రీడాకారులకు పంపిణీ చేసే దుస్తులు సైతం పంపిణీ చేయకుండానే సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చూపడంతో క్రీడాకారులకు సదరు దుస్తులు సైతం అందకుండా పోయాయన్న ఆరోపణలు ఉన్నాయి. వేలాది రూపాయలు వెచ్చించి ప్రభుత్వం విలువైన స్థలాలను క్రీడా ప్రాంగణాల పేరిట గ్రామపంచాయతీలకు ఆధీనం చేసిన నిర్దేశించిన లక్ష్యం అధికారుల అలసత్వంతో నెరవేరకుండా పోతుండడంతో అనేక క్రీడా ప్రాంగణాల్లో పిచ్చిచెట్లు మొలుస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి బోర్డులకే పరిమితం అయిన క్రీడా ప్రాంగణాలను వినియోగంలోకి తెచ్చేందుకు ప్రత్యేక నిధులను విడుదల చేసి క్రీడాకారులకు కావాల్సిన సామాగ్రితో పాటు తెలంగాణ క్రీడాప్రాంగణాల చుట్టూ ప్రహారీ గోడలు సైతం నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## నగదు బదిలీపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలి



**భువనగిరి ప్రభాతవార్త:** గొర్రెల పంపిణీ పథకానికి అవసరమైన నిధులు విడుదల చేసి డిడిలు చెల్లించిన లబ్ధిదారులకు నగదు బదిలీ ద్వారా వెంటనే అమలు చేయాలని గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో జిఎంపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హన్మంతు కె.జెండగేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు గొర్రెల పంపిణీ పథకం కొనసాగిస్తామని తమ మేనిఫెస్టోలో ప్రకటించి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అమలు చేయడంలేదని విమర్శించారు. జిల్లాలో సుమారుగా 13,700 మందికి రెండవ విడత గొర్రెలు రావల్సి ఉండగా 347 మంది తమ వంతు వాటాధనం రూ.43,750 చొప్పున జిల్లా కలెక్టర్ ఖాతాలో జమచేసి నెలలు తరబడిగా ఎదురుచూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం జాప్యం వల్ల విసిగిపోయిన 150 మంది లబ్ధిదారులు తమ డిడిలను వాపసు ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. గొర్రెల పంపిణీ పథకాన్ని కొనసాగిస్తున్న ప్రభుత్వ హామీకి విరుద్ధంగా సంబంధిత అధికారులు డిడిలు వాపసు కొరకు ప్రత్యేక దరఖాస్తును రూపొందించారని వివరించారు. అందుకనే ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీ మేరకు డిడిలు వాపసు ఇచ్చే ఆలోచన విరమించుకొని రాష్ట్రంలో గొర్రెల పంపిణీ పథకానికి అవసరమైన నిధులు విడుదల చేసి నగదు బదిలీ ద్వారా అమలు చేస్తామని స్పష్టమైన హామీని ఇవ్వాలని, వృత్తి రీత్యా ప్రమాదాల్లో చనిపోయిన గొర్రెల మేకల పెంపకం దారులకు 10 లక్షల ఎక్స్ రేషియా ఇవ్వాలని, ఉచిత గొర్రెల బీమా పథకం అమలు చేయాలని, 50 సంవత్సరాలు దాటిన వారికి నెలకు రూ.5వేలు పెన్షన్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దయ్యాల నర్సింహ్మా, ఉపాధ్యక్షుడు బుడమ శ్రీశైలం, సహాయ కార్యదర్శి ఎల్లంల సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు ర్యాకల శ్రీనివాస్, పాక జహంగీర్, తెల్జూరి మల్లేష్, మన్నెబోయిన రాజలింగం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## అరకొర వసతులతో పాఠశాలలు ప్రారంభం

ఎక్కడికి అక్కడ నిలిచిపోయిన పారిశుద్ధ్య పనులు

మన ఊరు మనబడి పనులలో జాప్యం





**తిరుమల గిరి ప్రభాతవార్త:** తిరుమలగిరి మండలంలో కొన్ని పాఠశాలలు మన ఊరు మనబడి మనబడి మన బస్తి అనే కార్యక్రమం తీసుకొని గత ప్రభుత్వ ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా చేయాలని నూతనంగా నూతన బిల్డింగులను ఏర్పాటు చేసి ప్రైవేటు పాఠశాలతో దీటుగా ఉండాలని, పనులు ప్రారంభించి సంవత్సరం గడిచిన కొన్ని బిల్డింగులు పూర్తికాక అరకొర వసతులతో ఆగిపోయాయి. నేటి నుండి పాఠశాలలు ప్రారంభం అవుతున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నేలలపైనే కూర్చోవలసిన దుస్థితి ఎదురవుతుంది. ప్రభుత్వాలు మాత్రం ప్రైవేటు పాఠశాలకు దీటుగా విద్యనందిస్తూ కార్పొరేట్ స్థాయిలో బిల్డింగులను ఏర్పాటు చేస్తామని చెప్పుకుంటూ పోతున్నారే తప్ప ప్రభుత్వాలు మారిన పేదలకు మాత్రం తలరాతలు మారలేదని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం పనులు చేయకపోయినా ఈ ప్రభుత్వమైనా త్వరలో పనులు పూర్తిచేసి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందని అనుకున్నారు. కానీ నేడే పాఠశాలలు ప్రారంభం అవుతున్న ఇప్పటికీ కొన్ని పాఠశాలల్లో పారిశుధ్యం ఎక్కడికక్కడ పేరుకుపోయిందని, పేరుకుపోయిన పారిశుద్ధ్యాన్ని తీసిన నాథుడే కరువయ్యారని వారు చెప్పున్నారు. ప్రారంభంలోనే ఇలా ఉంటే రానున్న రోజుల్లో ఎలా ఉంటుందని వారు ఆందోళన చెందుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి అందరూ కృషి చేయాలని పేద విద్యార్థుల విద్యకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పేద విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.